


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 127 | ఆదివారం 10 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## గిల్, సాయి సుదర్శన్ మెరుపులు.. రాజస్థాన్ బౌలర్లు బేజారు





# బెంగాల్ సీఎం గా సువేందు అధికారి

**ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం**
**ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి**
**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**
**చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు**



పశ్చిమ బెంగాల్‌లో మొట్ట మొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్,



# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు..

**పాలనలో వేగం పెంచేందుకు ఫైళ్లను 24 గంటల్లో క్లియర్ చేయాలని సీఎం సూచన**
**ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు మొదటి ర్యాంకు**
**పనితీరులో వెనుకబడ్డ మంత్రులు సవిత, పయ్యావుల, కొల్లు రవీంద్ర**
**సీఎస్ సాయిప్రసాద్ పనితీరును ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు**
**ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో మంత్రుల ర్యాంకులను ఇకపై బహిర్గతం చేయవద్దని నిర్ణయం**




# ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

**జలవివాదాలపై కేంద్ర మంత్రితో కీలక భేటీ**



## బండి తనయుడు భగీరథ్‌పై పోక్సో కేసు

**మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో

## కేరళ సీఎంగా కేసీ వేణుగోపాల్!



**కేరళ సీఎం రేసులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్**
**ఎమ్మెల్యేల అభిప్రాయాలను ఖర్గేకు పంపిన పరిశీలకులు**
**సతీశన్, చెన్నితాల కూడా పోటీలోనే**
**సోమవారం కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం?**

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ వేగవంతమైంది. సీఎం పదవి కోసం పలువురు నేతలు పోటీ పడుతున్నప్పటికీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆయన సీఎం రేసులో అందరికంటే ముందున్నారని కాంగ్రెస్ వర్గాలు

# నేడు ప్రధాని మోడీ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక



# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్..

## గంట గంటకూ మారుతున్న సమీకరణాలు

**తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై తీవ్ర ఉత్కంఠ**
**మెజారిటీకి రెండు సీట్ల దూరంలో నిలిచిపోయిన విజయ్ కూటమి**
**మద్దతుపై వీసీకే పార్టీ సస్పెన్స్..**
**డిప్యూటీ సీఎం పదవి డిమాండ్**
**విజయ్ పార్టీపై టీటీవీ దినకరన్ ఫోర్జరీ ఆరోపణలు, పోలీసులకు ఫిర్యాదు**

తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నటుడు, రాజకీయ నేత విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు దగ్గరగా వచ్చి ఆగిపోవడంతో రాష్ట్రంలో తీవ్ర ఉత్కంఠ వాతావరణం నెలకొంది. గంట గంటకూ మారుతున్న రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల నుంచి వస్తున్న మిశ్రమ సంకేతాలు, చివరి నిమిషం మలుపులతో తమిళ రాజకీయాలు ఓ పొలిటికల్ థ్రిల్లర్‌ను

# డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు..



**తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ**
**విజయ్ పార్టీకి మద్దతివ్వాలంటే డిప్యూటీ సీఎం పదవి కావాలన్న వీసీకే**
**రెండు మంత్రి పదవులు కూడా కావాలని పట్టుబడుతున్న తిరుమావళవన్**
**మెజారిటీకి కాస్త దూరంలో నిలిచిపోయిన విజయ్ పార్టీ టీవీకే**
**నిష్క్రమిస్తున్న సీఎం స్టాలిన్‌తో తిరుమావళవన్ భేటీతో మరింత ఆసక్తి**

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ ఇంకా తొలగిపోలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి మద్దతివ్వడానికి విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) కీలకమైన

# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్..

తలపించాయి. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2) మద్దతుతో విజయ్ కూటమి బలం 116కు చేరింది. మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతు కోసం తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందని ప్రకటించినా, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసిన విజయ్ కేవలం 116 మంది ఎమ్మెల్యేల సంతకాలతోనే మద్దతు లేఖ సమర్పించినట్లు తెలిసింది.రెండు స్థానాలున్న వీసీకే పార్టీ మద్దతు ఈ దశలో కీలకంగా మారింది. తొలుత విజయ్‌కు మద్దతిచ్చేలా సంకేతాలిచ్చిన ఆ పార్టీ, చివరి నిమిషంలో వెనక్కి తగ్గింది. తమ పార్టీ అధినేత తిరుమావళవన్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని వీసీకే డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనికి టీవీకే అంగీకరించకపోవడంతో చర్చలు నిలిచిపోయాయి. తమ తుది నిర్ణయాన్ని శనివారం ఉదయం ప్రకటిస్తామని వీసీకే ప్రకటించడంతో సస్పెన్స్ మరింత పెరిగింది.మరోవైపు, అమ్మా మక్కల్ మున్నేట్ర కజగం (ఏఎంఎంకే) అధినేత టీటీవీ దినకరన్.. విజయ్ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యే కామరాజ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి మద్దతు లేఖలో చేర్చారని ఆయన ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి కౌంటర్‌గా, దినకరన్ అనుమతితోనే కామరాజ్ మద్దతు లేఖపై సంతకం చేస్తున్న వీడియోను టీవీకే విడుదల చేయడం వివాదాన్ని మరింత పెంచింది. ఈ పరిణామాల మధ్య, విజయ్‌ను కాదని, ఏఐఏడీఎంకే అధినేత పళనిస్వామిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని దినకరన్ గవర్నర్‌ను కోరారు. మరోవైపు, విజయ్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు డీఎంకే పార్టీ.. ఏఐఏడీఎంకే ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇచ్చే ప్రతిపాదన చేసిందని, అయితే తాము దాన్ని తిరస్కరించామని సీపీఎం నేత ఎంఏ బేబీ వెల్లడించారు.

# కేరళ సీఎంగా కేసీ వేణుగోపాల్!

ఎన్డీటీవీకి తెలిపాయి. కేరళలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ఏఐసీసీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ సమావేశమై వారి అభిప్రాయాలు స్వీకరించారు. అనంతరం శుక్రవారం ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తమ నివేదికను సమర్పించారు. అత్యధిక మంది ఎమ్మెల్యేలు వేణుగోపాల్ వైపే మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో యూడీఎఫ్ గెలుపునకు 'నిజమైన సూత్రధారి' వేణుగోపాల్ అని అభివర్ణిస్తూ కార్యకర్తలు 'నాయకన్' (హీరో) పోస్టర్లను ప్రదర్శిస్తున్నారు. సీఎం రేసులో ప్రస్తుత ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, సీనియర్ నేత రమేశ్ చెన్నితాల పేర్లు కూడా ఉన్నప్పటికీ, పార్టీ అధిష్ఠానం వేణుగోపాల్ వైపే మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. మొత్తం 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీలో యూడీఎఫ్ కూటమి 102 సీట్లు గెలుచుకుంది. ఇందులో కాంగ్రెస్ 63, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ 22, కేరళ కాంగ్రెస్ 7 స్థానాలు సాధించాయి. పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది. అధిష్ఠానం పిలుపు మేరకు ముగ్గురు ప్రధాన నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఒకవేళ ముఖ్యమంత్రిగా ఎంపికైతే, ప్రస్తుతం ఆలప్పుళ లోక్‌సభ ఎంపీగా ఉన్న వేణుగోపాల్ తన పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగే అవకాశం ఉండగా, ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరుకావచ్చని భావిస్తున్నారు.

## డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు..

డిమాండ్లను ముందుకు తెచ్చింది. ప్రభుత్వ ఏర్పాటులో తమకు ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించాలని వీసీకే అధినేత తోల్ తిరుమావళవన్ పట్టుబడుతున్నట్లు సమాచారం.శుక్రవారం పార్టీ అధినేత అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి వర్చువల్ సమావేశంలో ఈ మేరకు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తిరుమావళవన్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు, పార్టీ తరఫున గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని వీసీకే డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 23న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీసీకే రెండు స్థానాల్లో విజయం సాధించింది.234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో 108 సీట్లు గెలుచుకున్న టీవీకే, అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి మరికొంత మద్దతు అవసరం కావడంతో వీసీకే కీలకంగా మారింది. మరోవైపు, రెండు నియోజకవర్గాల్లో గెలిచిన విజయ్, చెన్నైలోని పెరంబూర్ స్థానాన్ని అట్టిపెట్టుకుని, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసే అవకాశం ఉంది. అక్కడ జరిగే ఉప ఎన్నికలో తిరుమావళవన్ పోటీ చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. పదవులతో పాటు, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల హత్యల విచారణ కమిషన్లను కొనసాగించాలని, ప్రభుత్వ ఉద్యోగ పదోన్నతుల్లో దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని వీసీకే కోరుతోంది. ఈ పరిణామాల మధ్య, తిరుమావళవన్ నిన్న రాత్రి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌తో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది.

# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు.

పాలనలో వేగం పెంచడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కీలకమైన ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించాలని, అప్పుడే ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుందని స్పష్టం చేశారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగమే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'లో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మంత్రులు, కార్యదర్శులు, అధికారులకు ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ-ఫైల్స్ పరిష్కార వేగం ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2026 మార్చి 11 నుంచి మే 5 మధ్య కాలంలో ఫైళ్ల పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సగటున కేవలం 2.49 గంటల్లోనే ఫైళ్లను పరిష్కరించడం విశేషం. ఆయన తర్వాత మంత్రి రామానాయుడు 7.37 గంటలతో రెండో స్థానంలో, టీజీ భరత్ 10.54 గంటలతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించడం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.అదే సమయంలో కొందరు మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఫైళ్లను క్లియర్ చేయడానికి సగటున 13 రోజుల సమయం తీసుకుంటూ జాబితాలో చివరి స్థానంలో నిలిచారు. ఆమె కంటే ముందు మంత్రి పయ్యావుల కేశవ్ 9 రోజుల 14 గంటలతో, మంత్రి కొల్లు రవీంద్ర 6 రోజుల 7 గంటలతో చివరి మూడు స్థానాల్లో ఉన్నారు. అయితే, ఈ ర్యాంకుల ప్రకటనపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని భావించిన ముఖ్యమంత్రి, భవిష్యత్తులో మంత్రుల పనితీరుకు సంబంధించిన ర్యాంకులను బహిరంగంగా వెల్లడించవద్దని అధికారులకు సూచించినట్లు సమాచారం. పనితీరు మెరుగుపరుచుకోవడంపై అంతర్గతంగా దృష్టి సారించాలని, బహిరంగ విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఎల్లుండి (ఈ నెల 11న) ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నారు. ముఖ్యంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.గోదావరి జలాల పంపిణీ అంశాన్ని పునఃసమీక్షించేందుకు ఒక ప్రత్యేక ట్రైబ్యునల్‌ను నియమించాలని చంద్రబాబు ఈ భేటీలో కేంద్ర మంత్రిని కోరనున్నారు. అదే సమయంలో గోదావరి నదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న సమ్మక్క సారలమ్మ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేయనున్నారు. మరోవైపు కృష్ణా నదిపై కర్ణాటక నిర్మించిన ఆల్మట్టి డ్యాం ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని కూడా కేంద్ర మంత్రిని చంద్రబాబు అభ్యర్థించనున్నారు. వీటితో పాటు ఢిల్లీలో జరిగే భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# హర్మూజ్ వద్ద నావలో మంటలు భారతీయ నావికుడు దుర్మరణం

హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఒక నావలో మంటలు చెలరేగడంతో ఒక భారతీయ నావికుడు కన్నుమూసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటనలో మరో నలుగురు గాయాలపాలైనట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో నావలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. మంటలు చెలరేగటానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనలో గాయపడ్డ వారికి దుబాయ్‌లో వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ కూడా స్పందించింది. క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించామని తెలిపింది. నావ యజమానితో నిత్యం అందుబాటులో ఉన్నామని కూడా పేర్కొంది. అన్ని రకాల సాయాలను అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటన విచారకరమని కూడా పేర్కొంది. ఇరాన్, యూఎస్ మధ్య హోర్ముజ్ వేదికగా ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న వేళ ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. శుక్రవారం హోర్ముజ్‌లో ఇరాన్, యూఎస్ దళాలు పరస్పరం కాల్పులకు దిగిన విషయం తెలిసిందే. మొదట కాల్పులకు దిగింది అమెరికాయేనని ఇరాన్ ఆరోపించింది. నౌకలను, సాధారణ పౌరులను అమెరికా టా÷-గ్గ÷ట్ చేసిందని ఆరోపించింది. కానీ ఇరాన్ దాడులకు తాము ప్రతిదాడులు మాత్రమే చేశామని అమెరికా తేల్చి చెప్పింది. ఈ కాల్పులను చిన్న విషయంగా కొట్టిపారేసిన యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆ తరువాత ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. చర్చలను మళ్లీ ప్రారంభించకపోతే ఇలాంటి దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## డిప్యూటి సిఎం పవన్ చొరవ మస్కట్ నుంచి సొంతూరుకు చేరిన మహిళ

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీకి చెందిన మహిళ మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి చేరుకుంది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలానికి చెందిన షెహనాజ్ కుటుంబ జీవనం కోసం ఏజెంట్ ద్వారా మస్కట్‌కు వెళ్లి చిత్ర హింసలకు గురైంది. తనకు జీతం ఇవ్వడం లేదని, వేధింపులకు గురిచేస్తున్నారంటూ భర్తకు వీడియో కాల్ చేసి చెప్పింది. తనను రక్షించాలంటూ డిప్యూటీ సీఎం పవన్‌ను వేడుకుంది. షెహనాజ్ బాధలు విన్న వెంటనే డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. మహిళను స్వగ్రామానికి రప్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశించారు. ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి చొరవతో షెహనాజ్ స్వగ్రామానికి చేరుకుంది. కేవలం ఐదు రోజుల్లోనే మస్కట్ నుంచి మహిళను స్వగ్రామానికి డిప్యూటీ సీఎం పేషీ అధికారులు చేర్చారు. మస్కట్ నుంచి ముంబైకి అటు నుంచి విజయవాడకు వాల్మీకిపురం మహిళ షెహనాజ్ చేరుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేషీ అధికారులు.. మహిళకి రూ 30,000 నగదు, చీర బహూకరించి సురక్షితంగా స్వగ్రామానికి పంపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి షెహనాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తనను సమస్యల నుంచి రక్షించి స్వగ్రామం చేర్చడంతో పాటు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపింది.

## భూముల ధరల పెంపు నిర్ణయం రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విలువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. అవసరమైతే మరింత సమయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించింది.

## కోమటిపల్లి రైల్వే సొరంగ మార్గం నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని మూడో లైన్, కోమటిపల్లి భూగర్భ రైల్వే సొరంగ మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ హైదబాదాద్ నుంచి వర్చువల్‌గా ఆదివారం ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర దక్షిణ భారతానికి ముఖ ద్వారమైన కాజీపేట రైల్వే జంక్షన్ సమీపంలోని కోమటిపల్లి వద్ద రైలు ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు రైల్వే శాఖ భూగర్భ సొరంగం మార్గం నిర్మించారు. దీంతోపాటు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట-బలార్షా, కాజీపేట- విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీకి అనుగుణంగా 421 కిలో మీటర్ల మూడో లైన్‌ను ఏర్పాటు చేశారు. గ్రాంట్ ట్రంక్ రూట్‌లో ఢిల్లీ-సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ దాదాపు 12 ఏళ్ల కాలంలో దాదాపు రూ.4015 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని రైల్వే అధికారులు వెల్లడించారు.

## లేగదూడను రక్షించే క్రమంలో తెగింపు బావిలో పడిప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు

ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమంలో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీకొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేందుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బావిలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు. గోవిందరావుపేట సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీనులు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రస్పుత్ రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. పవన్ మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు కొనసాగిస్తున్నారు. తండ్రీకొడుకులు గొప్ప మనసుతో ఓ మూగజీవిని రక్షించాలనుకుని ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# హైదరాబాద్ ట్రాఫిక్‌లో చిక్కుకున్న చంద్రబాబు కాన్వాయ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన కాన్వాయ్‌తో హైదరాబాద్ ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు నిర్వహిస్తున్న ట్రయల్ రన్ కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. నగరంలోని బంజారాహిల్స్ ప్రాంతంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో భాగంగా పోలీసులు బంజారాహిల్స్ మార్గంలో కాన్వాయ్ ట్రయల్ రన్ చేపట్టారు. అయితే, కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ అటువైపుగా వచ్చింది. దీంతో ఆయన వాహనశ్రేణి ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడి, సుమారు 10 నిమిషాల పాటు ట్రాఫిక్‌లోనే నెమ్మదిగా కదులుతూ ఉండిపోయింది. ట్రాఫిక్ జామ్ తీవ్రంగా ఉండటంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు తన కారు నుంచి కిందకు దిగారు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. కొద్దిసేపటి తర్వాత ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో చంద్రబాబు కాన్వాయ్ అక్కడి నుంచి ముందుకు కదిలి వెళ్లిపోయింది. ఉన్నతాధికారుల మధ్య సమాచార లోపం వల్లే ఈ గందరగోళం తలెత్తినట్లు తెలుస్తోంది



# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# గుంటనక్క కమీషన్లు మింగేసింది..

ఓ గుంటనక్క కమీషన్ల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజెక్టు డిజైన్ మార్చింది. జూరాల నుంచి శ్రీశైలానికి సోర్స్ పాయింట్ మార్చడం క్షమించరాని నేరం" అని కవిత మండిపడ్డారు. ఈ మార్పు వల్లనే ఆంధ్రప్రదేశ్‌తో వివాదాలు తలెత్తుతున్నాయని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. 'నల్లమల పులి బిడ్డ'నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎద్దేవా చేశారు. కానీ, ప్రాజెక్టు పేరుతో రూ.6 వేల కోట్ల బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని, ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కూడా వాటా ఉందని సంచలన ఆరోపణలు చేశారు. దసరాలోపు పనులు ప్రారంభించకపోతే పాదయాత్ర చేసి కాంగ్రెస్‌ను ఎండగడతామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. నీటి పారుదలపై వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

## బండి తనయుడు భగీరథ్‌పై పోక్సో కేసు

ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# నేడు ప్రధాని మోడీ రాక

విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

నంది పత్రిక
ఆదివారం 10 - 05 -2026

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన దుర్గా పేట విద్యార్థి.నత్తి యువన్ తేజ్.



**బేతంచెర్ల మే 9 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందున్న జ్ఞాన నిధి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సాంఘిక సంక్షేమ మరియు గురుకుల ప్రవేశ పరీక్ష కొరకు ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భాగంగా దుర్గా పేటకు చెందిన నత్తి రాజేంద్ర మరియు దుర్గమ్మ దంపతుల రెండవ కుమారుడు నత్తి.యువన్ తేజ్ అనే విద్యార్థి 100కి 88 మార్కులు సాధించి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల (బేతంచర్ల )కు ఎంపిక కావడం జరిగింది.నత్తి యువన్ తేజ్ తల్లి దండ్రులతో పాటు కుటుంబ సభ్యులు ఈ విజయం పట్ల జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల మే 9 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రయాణికులకుఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి నాయకులు బుగ్గన ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బొంబాయి జాకీర్,మారుతీ శర్మ, రూబెన్,ఎస్ ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన ప్రసవాల కోసం పరీక్షలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 9 :** అధిక ప్రమాదంలో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా మాతృ మరణాల రేటును తగ్గించడం ఆరోగ్యకరమైన ప్రసవాలను ప్రోత్సహించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్( పి ఎం ఎస్ ఎం ఏ ) అనే పథకాన్ని ప్రారంభించింది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం అగ్రత కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన ముఖ్యమైన ఆరోగ్య కార్యక్రమం. గర్భిణీ స్త్రీలను ముఖ్యంగా గర్భధారణ రెండవ మరియు త్రైమాసికంలో సురక్షితమైన నాణ్యమైన ప్రసవపూర్వ ఆరోగ్య పరీక్షలను అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతినెల తొమ్మిదవ తేదీన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక పరీక్షలను నిర్వహించారు. రక్త మూత్ర పరీక్షలు అల్ట్రాసౌండ్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ గర్భిణీ స్త్రీలకు ఎంతో ప్రయోజనకరమైన పథకం. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 31 మంది గర్భవతులకు వైద్యాధికారి దినేష్ బాబు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాధారణ కాన్పు కోసం వారికి తగిన సలహాలను సూచనలను ఇచ్చారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు చిన్నపాటి వ్యాయామాలను చేసుకోవాలని సూచించారు. వేసవిలో ఎండ తీవ్రత కారణంగా గర్భిణీ స్త్రీలలో ఉమ్మనీరు తగ్గిపోవడం చర్మం పొడి మారటం, వాంతులు విరేచనాలు కావడంతో పాటు బిడ్డ బరువు కూడా తగ్గిపోవడం జరుగుతుందని అన్నారు. దీనిపై గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఇలాంటి సంఘటనలు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీటితో కూడిన పండ్లను తరచుగా తీసుకోవాలని వైద్యాధికారి దినేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి స్టాఫ్ నర్స్ విజయశాంతి,ఏఎన్ఎం మారతమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ శ్యాంసుందర్, ఆశా వర్కర్లు రానెమ్మ, అంజనమ్మ,జయమ్మలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 45 మంది గర్భవతులకు వైద్యాధికారి సవిత, పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మి, వైద్య సిబ్బంది పరీక్షలను నిర్వహించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పోష్ చట్టం: కార్యస్థలాల్లో మహిళల సురక్షకు గట్టి కవచం






**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలో రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పోష్ చట్టం మరియు మహిళా సాధికారకత అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు 'పోష్ చట్టం' ప్రధాన ఆయుధంగా మారిందని,2013 డిసెంబర్ 9న అమలులోకి వచ్చిన ఈ చట్టం, మహిళలకు సురక్షిత పని వాతావరణాన్ని కల్పిస్తూ, వేధింపులకు వేగవంతమైన పరిష్కారాలు అందిస్తుందని తెలిపారు. ప్రధాన వక్త డాక్టర్ మాధవి శ్యామల పోష్ చట్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ10 మంది లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగులున్న సంస్థలు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,ఫిర్యాదు చేసిన మహిళలు 3–6 నెలల్లోపు న్యాయం పొందవచ్చని వివరించారు. విశాఖా జడ్జిమెంట్ (1997) నుంచి ప్రారంభమైన ఈ పోరాటంలో ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ అట్ వర్క్ ప్లేస్ చట్టం మైలురాయిగా నిలిచిందని తెలిపారు. జిల్లా కలెక్టర్లను డిస్ట్రిక్ట్ ఆఫీసర్లుగా నియమించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అమలు బలపడిందని,అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలు అందరూ ఈ చట్టం గురించి తెలుసుకోవాలని, మహిళల సురక్షకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు నజీమా కౌషర్ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు.ఈ చట్టం వినియోగదారులకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, డిఫెక్టివ్ వస్తువులు, సేవల లోపాలపై ఫిర్యాదు చేసే సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ–కామర్స్, ఆన్‌లైన్ లావాదేవీలు కూడాఈ చట్టం పరిధిలోకి చేర్చబడ్డాయన్నారు.వినియోగదారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిషన్ల ద్వారా మరియు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉషశ్రీ, సెట్కూరు సిబ్బంది నిదీష్ కుమార్, శ్రీనివాస్ సింగ్, మౌలాలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శివ సన్నిధిలో పనిచేస్తూ శివైక్యం అయిన స్వీపర్



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 9 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న వడ్డె ఎల్లమ్మ (64) శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందింది. శనివారం ఉదయం ఆలయ పరిసరాలను శుభ్రం చేసిందని స్థానికులు పేర్కొంటున్నారు. తర్వాత ఓంకార పుణ్యక్షేత్రంలోనే పళ్ళు తోముకుంటూ అక్కడికక్కడే కుప్పకూలి పోయింది. ఈ విషయాన్ని వెంటనే 108 అంబులెన్సుకు సమాచారం అందించారు. నంద్యాల నుండి ఓంకార పుణ్యక్షేతానికి వచ్చేందుకు రోడ్డు సరిగా లేకపోవడంతో గంట సమయం పట్టింది తర్వాత పరిశీలించిన అంబులెన్స్ సిబ్బంది ఎల్లమ్మ మృతి చెందిందని ధృవీకరించారు. పుణ్యక్షేత్రంలో ఒక స్వీపర్ గా కంటే ఓ భక్తురాలిగా స్వామికి నిత్యం సేవలు అందించారు. గత 30 సంవత్సరాలు కాలం నుండి ఓంకారం లోనే స్థిర నివాసం ఏర్పరచుకొని ప్రతిరోజు ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం, స్వామివారి సేవలో పాలుపంచుకుంటూ ఉండేది. ఆలయ సిబ్బంది తోపాటు వచ్చిన భక్తులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, అందరి హృదయాల్లో సుస్థిరమైన అభిమానాన్ని సంపాదించుకుంది. ఎల్లమ్మ గుండెపోటుతో మరణించింది అన్న విషయం అందరిని కలిసివేసింది. ఆలయ నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తో పాటు దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకొని ఎల్లమ్మ పార్థివ దేహాన్ని పరిశీలించారు. దహన ఖర్చుల నిమిత్తం దేవస్థానం తరపున వెంటనే పదివేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. దేవస్థానంలోనే స్వామివారికి సేవలు చేస్తూ, క్షేత్రంలోనే శివైక్యం పొందిందని ఆలయ సిబ్బంది తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఎల్లమ్మ మృతి చెందింది అన్న విషయం తెలిసిన వెంటనే ఆలయ అర్చకులు విశ్వేశ్వర రావు,భాస్కర శర్మ, వెంకటేశ్వర్రావు,మల్లికార్జున రావు, చక్రపాణి తదితరులు కుటుంబ సభ్యులతో సహా ఓంకార పుణ్యక్షేత్రం చేరుకొని ఎల్లమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఎల్లమ్మను ఓంకార పుణ్యక్షేత్రం పరిసరాల్లోనే ఖననక్రియలను పూర్తి చేశారు.



# మతతత్వం మనుషుల మధ్య దెబ్బతిసే కుట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు మీసాల సుమలత




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** మతతత్వం తో మనుషుల మధ్య విభజన తెచ్చి ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతుంది. న్యాయ వ్యవస్థ కొన్నిచోట్ల పాలకులకు అనుకూలంగా వ్యవహరిస్తుంది. మత తత్వం పేరుతో మనుషుల మధ్య విభజన తెచ్చి ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను బిజెపి నాయకులు చేస్తున్నారని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత తెలిపారు. ఈరోజు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మీసాల సుమలత మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం అని అందుకు స్ఫూర్తి భారత రాజ్యాంగం అని, బిజెపి నాయకులు ఇందుకు విరుద్ధంగా మతతత్వం పేరుతో మనుషుల మధ్య విభజన తెచ్చి ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతుందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించడం వంటి సంఘటనలు బిజెపి హయాంలో జరుగుతున్నాయన్నారు. భారత దేశం లౌకికంగా ఉండాలని రాజ్యాంగ నిర్మాణం జరిగిందని ప్రశ్నించే గొంతులను పాలకులు అణిచివేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అత్తర్ బి, ముంతాజ్ బి, తహరాబి, షబానాభి, జాఫర్ బి, పీటర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పాట్నా ఐఐటీ క్యాంపస్‌లో హైదరాబాద్ విద్యార్థి మృతి

బీహార్ లోని పాట్నా ఐఐటీ క్యాంపస్‌లో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. క్యాంపస్‌లో క్రికెట్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు స్తంభాన్ని తాకడంతో కరెంట్ షాక్ కు గురై ప్రాణాలు విడిచాడు. మృతుడిని నగరంలోని చందానగర్‌కు చెందిన హర్షిత్ రాజ్‌గా గుర్తించారు. ఈరోజు ఉదయం ఆరు గంటలకు ఈ విషాద ఘటన చోటు చేసుకున్నట్లు ఐఐటీ పాట్నా సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ దీపక్ కుమార్ చౌరాసియా నగర పోలీసులకు సమాచారం ఇచ్చారు.

క్రికెట్ ఆడుతూ విద్యార్థి విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అతనిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. విద్యార్థి తల్లిదండ్రులకు, స్థానిక పోలీసులకు ఐఐటీ పాట్నా అధికారులు సమాచారం ఇచ్చారు.

# రేపటితో ముగియనున్న ఎల్ఆర్‌యస్ మేళా

## క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు
## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరణకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్) కు దరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఎల్ఆర్‌యస్ మేళా ఆదివారంతో ముగియనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నిర్వహించిన మూడో రోజు ఎల్ఆర్‌యస్ మేళాలో పాల్గొన్న ఆయన, ఎల్ఆర్‌యస్ ప్రక్రియ పూర్తి చేసుకున్న దరఖాస్తుదారులకు అప్రూవల్ ప్రొసీడింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్‌యస్ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎల్ఆర్‌యస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈ మేళా ఆదివారంతో ముగియనుందని పేర్కొన్నారు. గడిచిన మూడు రోజుల్లో మొత్తం 102 దరఖాస్తులకు అప్రూవల్ ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందని, తద్వారా రూ.90.76 లక్షల ఫీజులు వసూలైనట్లు వెల్లడించారు.ఎల్ఆర్‌యస్ ప్రక్రియను పారదర్శకంగా, సులభంగా పూర్తి చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు ఒకేచోట అందుబాటులో ఉండటంతో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే క్రమబద్ధీకరణ చేయించుకోని ప్లాట్లపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పత్తికొండలో గ్రామీణ పిల్లల కోసం బాడ్మింటన్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** పత్తికొండ పట్టణంలో గ్రామీణ ప్రాంతాల పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ ఆధ్వర్యంలో బాడ్మింటన్ సమ్మర్ క్యాంప్ ప్రారంభించబడింది. ఈ సందర్భంగా అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు కూడా పట్టణ స్థాయి అవకాశాలు అందాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు క్రీడల్లో రాణించేందుకు ఈ క్యాంప్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో బాడ్మింటన్ శిక్షణ ఇవ్వబడుతుందని, గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ మరియు సీనియర్ ప్లేయర్ షబ్బీర్, పీడీ రాము, స్థానిక నాయకులు మురళీ, యువత, క్రీడాభిమానులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం.. స్పందించిన తండ్రి

**తాను చాలా సంతోషంగా ఉన్నానన్న చంద్రశేఖర్**

**తానేం చేసినా తన కుమారుడి కోసమేనని వ్యాఖ్య**

**తమిళ ప్రజల కోసం ఏదైనా చేయమని తనయుడికి సూచన**



తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్‌కు తెరపడింది. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు పలకడంతో విజయ్ ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. రేపు ఉదయం 10 గంటలకు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తమిళనాడు రాజకీయాలు ఆరు రోజుల పాటు తీవ్ర ఉత్కంఠను రేపాయి. విజయ్‌కి మార్గం సుగమం కావడంతో ఆయన తండ్రి, దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్ స్పందించారు. విజయ్ ముఖ్యమంత్రి కావడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. "నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఏం చేసినా నా కుమారుడి కోసమే చేస్తున్నాను. చివరకు, విజయ్ ద్వారా తమిళ ప్రజలు విజయం సాధించారు" అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కుమారుడికి కూడా ఒక సందేశం ఇచ్చారు. "ప్రతిదీ తమిళుల కోసమే చేయి" అని కాబోయే ముఖ్యమంత్రికి సూచించారు.

# మాతృ ప్రేమపై చిన్నారుల చిత్రాలు









**నంద్యాల ప్రతినిధి. మే 09 . (నంది పత్రిక ):**నంద్యాల లోని కోటేష్ ఆర్ట్ అకాడమీ కి చెందిన ఇద్దరు చిన్నారులు అంతర్జాతీయ మాతృ దినోత్సవం పురస్కరించుకొని తమ చిట్టి చేతులతో అమ్మ అనురాగం గురించి చిత్రలేఖనం ద్వారా చూపించారు. ప్రణవ్ అనే బుడతడు 3 వ తరగతి. అమ్మ ఆప్యాయత ఎలా ఉంటుందో అమ్మ నే నాకు దేవత అనే విధంగా వేసాడు. అలాగే మరొక చిన్నారి పర్ణనా 5వ తరగతి. బిడ్డ ను చూసి తల్లి మురిసి పోతున్నట్లు, అమ్మ ను దేవతగా చూపించింది. ఈ పిల్లలు డ్రాయింగ్ షీట్ పై కలర్ పెన్సిల్స్ తో వేశారు. ఈ సందర్భంగా చిన్నారుల గురువు కోటేష్ మాట్లాడుతూ చిన్నారులకు తల్లి యొక్క గొప్పతనాన్ని తెలియ చెప్పాలని ఈ చిత్రాలు వేపించానని చెప్పారు. బిడ్డల కోసం సర్వం త్యాగం చేసేది అమ్మ మాత్రమే. అందుకే అమ్మ ఒక దేవత. అమ్మ గురించి ఎంత చెప్పిన తక్కువే. అమ్మ ప్రేమ అమృతంకన్నమిన్నా. చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# అల్ ఫుర్ ఖాన్ ఖబరస్తాన్ అభివృద్ధికి చర్యలు





**నంద్యాల పట్టణ ప్రజలు ఖబరస్తాన్ అభివృద్ధికి సహకరించాలి**

**టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్**

**నంద్యాల సిటీ బ్యూరో మే 09 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం భీమవరం రహదారిలోని అల్ ఫుర్ ఖాన్ ఖబరస్తాన్ అభివృద్ధికి చర్యలు చేపడతమని, నంద్యాల పట్టణ ప్రజలు ఖబరస్తాన్ అభివృద్ధికి సహకరించాలని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ కోరారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఈద్గా ఆవరణలో ఉన్న పురాతన ఖబరస్తాన్ ను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్ సభ్యులు అమీర్ భాష, మునీర్, మౌలానా అబ్దుల్ హది తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ముస్లిం సోదరులకు ఈ పాత ఈద్గా ఎంతో ముఖ్యమని, గతంలో ఊరి బయట ఉండే అల్ ఫుర్కాన్ ఈద్గా, నేడు జనాభా పెరగడం వల్ల ఊరి మధ్యలో ఉందన్నారు. సమాధులను రాళ్లతో నింపడం వల్ల చాలా వరకు స్థలాభావం ఏర్పడిందని, కావున తమ పూర్వీకుల స్థలాల్లోని కట్టడాలనే తాము కూల్చివేయమని చెప్పడం జరిగిందని ఫయాజ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాధులకు కట్టడాలను తొలగించి మంచి ఆహ్లాదకరంగా వాతావరణంలో ఉండేలా ఏర్పాటు చేయాలని కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్, సభ్యులకు ఆయన సూచించారు. ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ మాట్లాడుతూ నంద్యాల ముస్లిం సోదరులు పురాతన ఖబరస్తాన్ ను ఆధునికరించేందుకు, అభివృద్ధికి సహకరించాలని కోరారు. మౌలానా అబ్దుల్ హాది మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన ఖబరస్తాన్ అభివృద్ధికి ప్రతి ఒక్క ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మునీర్, అహ్మద్ హుసేన్, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ యువ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మృతి పార్టీ తీరని లోటు



**మంత్రాలయం , మే 9,నంది న్యూస్ :-** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన టిడిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి,యువ నాయకులు మాధవరం క్రిష్ణమోహను రెడ్డి సోదరుడు టిడిపి యువ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గత రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి శ్రీనివాసరెడ్డి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ మంచి కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరం వారి మృతి మాకు తీరని లోటు అని ,వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి , వగరూర్ అబ్దుల్ , వట్టెప్ప నరసింహ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీలో మహేశ్వరమ్మ రాముడు దంపతుల కుమారుడు సురేష్ మరియు సహస్ర ల వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , క్లస్టర్ ఇంచార్జి కె . జనార్ధన్ ఆచారి , 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘువేంద్ర , మరియు కుటుంబ సభ్యులు...

# అంగరంగ వైభవంగా.. లక్ష్మమ్మ అవ్వ రథోత్సవం



**టిడిపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మమ్మ నగర్‌లో అన్నదాన కార్యక్రమం..**

**ఘనంగా లక్ష్మమ్మ అవ్వ 94వ రథోత్సవం**

**నంది పత్రిక, ఆదోని ప్రతినిధి:** ఆదోని పట్టణంలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ 94వ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. పట్టణమంతా భక్తి పారవశ్యంతో కళకళలాడగా, వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దిన రథంపై లక్ష్మమ్మ అవ్వ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లడంతో భక్తులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. డప్పులు, మేళతాళాలు, భజనలు, సాంప్రదాయ కళారూపాలతో జాతర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఆదోని వన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బలగాలను మోహరించారు. ముఖ్యంగా డ్రోన్ కెమెరాల ద్వారా జాతర ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల అప్రమత్తతతో రథోత్సవం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

ఇదిలా ఉండగా ఆదోని టిడిపి ఇంచార్జి మీనాక్షి నాయుడు అన్నగారి పేరు మీద లక్ష్మమ్మ అవ్వ జాతర సందర్భంగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ నగర్‌లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు కొంక భూపాల్ చౌదరి, కొంక సిద్ధార్థ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. జాతరకు విచ్చేసిన భక్తులకు, స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున అన్నప్రసాదం పంపిణీ చేశారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు సహా అనేక మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ లక్ష్మమ్మ అవ్వ జాతర ఆదోని ప్రాంత ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో జాతర మరింత వైభవంగా జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇందిరానగర్ ఇంచార్జి ఐసీ రామకృష్ణ అడ్వకేట్, వలి, బడే హనుమంతు, జయరామ్, , గౌస్, శరభ, రాజేష్, అంగడి కిట్ట, మేస్త్రి రంగన్న, శేఖర్, అంజి, నరసప్ప, నాగరాజు, మంగన్న, శెట్టిబలిజ కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డ్ ప్రజలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఉపాధి వేతన ధారులకు మజ్జిగ వితరణ



**కొత్తపల్లి – నంది పత్రిక:** వేసవి రావడంతోఎండలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. ఉపాధి పనుల వద్ద పనుల సమయంలో వేతనదారలు నాలుగు గంటల వరకు పనిచేయాల్సి ఉంది. అయితే ఈ ఎండల భారీ నుంచి ఉపశమంగా మండలంలోని గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన కుమ్మరి ఇటుకల స్వామి అనే వ్యక్తి శనివారం గ్రామశివారుల్లో పనిచేస్తున్న వేతనదారులకు సుమారు 750 మందికి మజ్జిగ పంపిణీ చేసి తన ఉదారత్వాన్ని చాటుకున్నాడు.

# శక్తి యాప్ అవేర్నెస్ కార్యక్రమం.

**నందిపత్రిక**ఆత్మకూరుమండలం... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు ఏపీవో మనోహర్ కరివేన పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఆత్మకూరు యుపిఎస్ పరిధిలోని కరివేల గ్రామంలో చీ=+ూ ఉపాధి హామీ పథకం లో భాగంగా కరువు పనికి వచ్చిన మహిళలకు మరియు మగవారికి శక్తి యాప్ గురించి మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన ఫోక్సో చట్టం గురించి బాల్య వివాహాలు చిన్నపిల్లలపై నేరాలు జరగకుండా ఉండుటకు 1098 ఫిర్యాదు చేయవలెను ఉమెన్ వెల్ఫేర్181 ఎమర్జెన్సీ కాల్ 112,100 కి ఫోన్ చేయవలెను ఫేక్ కాల్స్ మరియు ఫేక్ యాప్స్ వాట్సాప్ లో వాటిని ఓపెన్ చేయడం కానీ ఇతరులకు వాట్సాప్ మెసేజ్ పంపడం కానీ అది ప్రజలకు నష్టమని తెలియజేయడమైనది



# సేవ కార్యక్రమాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**రుద్రవరం ప్రతినిధి మే 09 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ మహోత్సవాలలో రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం స్కౌట్స్ & గైడ్స్ ట్రూప్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పి.డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రమశిక్షణతో తమ సేవలను అందించారు స్కౌట్ విద్యార్థుల సేవలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు అభినందించారు. విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కౌట్ మాస్టర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజోలి లో శ్రీ భువనేంద్ర తీర్థులకు పూజలు..





**మంత్రాలయం, మే 9,(నంది న్యూస్) :** తెలంగాణలోని రాజవల్లిలో శ్రీభువనేంద్రతీర్థుల పూజలు పూర్తయ్యాయి. శనివారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆదేశాల మేరకు రాజోలిలోని శ్రీ భువనేంద్రతీర్థుల సన్నిధిలో, మూలబృందావనం,ప్రాత: నిర్మాల్య అభిషేకం, విశేష పంచామృతాభిషేకం, మూలబృందావనానికి ప్రత్యేక పుష్పాలంకరణ,నైవేద్యం, బ్రాహ్మణుల అలంకారం, తీర్థప్రసాదం తదితర కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మంత్రాలయం సంస్కృత విద్యాపీఠం అధ్యాపకులు విద్వాన్, బండి శ్యామాచార్,విద్వాన్, వేణుగోపాలాచార్, విద్వాన్, శ్రీకాంతాచార్,మంత్రాలయం దాస సాహిత్య విద్వాంసుడు సులాది హనుమేశాచార్ ముఖ్య సంకలనకర్త అయ్యాడు.మరియు సుధ విద్యార్థులు, సిబ్బంది రవికులకర్ణి, పలువురు భక్తులు, శ్రీ మఠం శిష్యులు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు.

### న్యాయ,మైనార్టీ శాఖామాత్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.




**నంద్యాల సిటీ బ్యూరో మే 9 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో రెండు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి తులసీశ్వర రెడ్డి పేర్కొన్నారు.గోస్పాడు మండలంలోని తేళ్లపూరి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయము కు కోటి,ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు కోటి రూపాయలు మంజూరైందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయాలు చరిత్రకు సాక్షాలన్నారు.కాలానికి అనుగుణంగా దేవాలయాలు అభివృద్ధికి నోచుకోక పోవడంతో ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.రెండు గ్రామాల్లో ఉన్న దేవాలయాలను న్యాయ శాఖ,మైనార్టీ శాఖామాత్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ సందర్శించారు.ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.మంత్రి హామీ మేరకు ప్రభుత్వం రెండు దేవాలయాలకు 2 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు.దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు.

# జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సున్తీ (వడుగులు) కార్యక్రమం

### 160 మందికి ఉచితంగా సున్తీ (వడుగులు) ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అల్ పుర్కాన్ కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్



**నంద్యాల సిటీ బ్యూరో మే 09 ( నంది పత్రిక )** జమాఅతుల్ ఉలమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటల నుండి 5 గంటల వరకు ఉచిత సున్తీ (వడుగులు) కార్యక్రమం నిర్వహించినట్లు ఉలేమా మరియు ఇమాముల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాది సయీది తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణం భీమవరం రహదారిలోని అల్-పుర్కాన్ మసీదు నందు జరిగిన ఉచిత సున్తీ (వడుగులు) కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అల్ పుర్కాన్ కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని, ముస్లిం సంప్రదాయంలో ఖత్నా అనేది సున్నత్ అని, మన మహమ్మద్ ప్రవక్త ఆచరించిన మార్గదర్శకాల్లో ఖత్నాఒకటి అని పేర్కొన్నారు. జమాఅతుల్ ఉలమా వల్ అయిమ్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పేదవారిని దృష్టిలో ఉంచుకొని ఖర్చులతో కూడుకున్న కార్యక్రమాన్ని ఉచితంగా అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉచిత సున్తీ (వడుగులు) కార్యక్రమాన్ని పేద ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జమా అతుల్ ఉలమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు, ఉలేమా మరియు ఇమాముల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హది తెలిపారు. భవిష్యత్తులో ముస్లిం మైనారిటీల కోసం మరింత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతుల్ ఉలమా వల్ అయిమ్మ ఫౌండేషన్ నాయకులు హాఫీజ్ మొహమ్మద్ షరీఫ్ సాహిబ్ మిఫ్తాహి, మౌలానా ముహమ్మద్ హుస్సేన్ రషాది, హాఫీజ్ మొహమ్మద్ షరీఫ్ హుదవి, మౌలానా అబ్దుల్లా రషాది, హాఫీజ్ ముహమ్మద్ ముద్దస్సీర్, హాఫీజ్ షరీఫ్ సాహబ్, హాఫీజ్ మొహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసాపురంలో వైభవంగా శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వేంకటేశ్వర స్వామి చతుర్థ వార్షికోత్సవాలు.






**రుద్రవరం ప్రతినిధి మే 09 (నంది పత్రిక):** రుద్రవరం మండలం కొండమాయపల్లె పంచాయతీ పరిధిలోని వెలగలపల్లె పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వేంకటేశ్వర స్వామి మరియు మహాత్రిపుర సుందరీ సమేత మానస లింగేశ్వర స్వామి దేవాలయాల చతుర్థ వార్షికోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 7:00 గంటల నుండి ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ పర్యవేక్షణలో విశేష పూజలు నిర్వహించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనము, పంచగవ్యారాధనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శతకలశ స్నపన తిరుమంజనం, విశ్వక్సేన హోమం, లక్ష్మీ వేంకటేశ్వర హోమం, మహా ధన్వంతరి హోమం మరియు మహా సుదర్శన హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించబడింది. సాయంత్రం వేళలో యాలూరు గ్రామం ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'కోలాట కార్యక్రమం' భక్తులను అలరించింది. అనంతరం స్వామివారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలకు రుద్రవరం, కొండమాయపల్లె, వెలగలపల్లె గ్రామాల నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చిన భక్తులందరికీ భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం స్మార్త పురోహితులు జూటూరు నరసింహ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సింగతల మధుసూధన రెడ్డి, ఉపాధ్యక్షులు యల్.వి. రంగనాయకులు, కోశాధికారి ఇ.కె.వి. నరసింహులు మరియు భక్త బృందం మరియు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డా. రాఘవేంద్రకు బుక్ ఆఫ్ వరల్డ్ ను.. ప్రధానం చేసిన శ్రీమఠం పీఠాధిపతులు



**మంత్రాలయం, మే9,(నంది) :** హైదరాబాద్ ఎస్ఆర్ఎస్ పెయిన్ క్లినిక్ వ్యవస్థాపకులు, ఎం.పీ.టి న్యూరో, డ్రై నీడ్లింగ్ స్పెషలిస్ట్ అయినడాక్టర్ ఎం ఏ రాఘవేంద్ర కు అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది.ప్రఖ్యాత హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండిపెయిన్ మేనేజ్‌మెంట్ మరియు ఫిజియోథెరపీ రంగంలో విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. శనివారం ఈ పురస్కారంమంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థుల అందజేశారు. డా. ఎంఏ రాఘవేంద్ర రోగులకు అందిస్తున్న సేవలలో ముఖ్యంగా శస్త్రచికిత్స లేకుండా చికిత్సఅధునాతన డ్రై నీడ్లింగ్ ఆస్ట్రేలియన్ చికిత్స ద్వారా సయాటికా నొప్పి, మెడ నొప్పి, వెన్నునొప్పి, మస్కులోస్కెలెటల్ సమస్యలు, న్యూరోలాజికల్ సమస్యలుకు ఆధునిక మరియు ఫలప్రదమైన చికిత్స అందిస్తున్నారు.ఈ లాంటి సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం దక్కడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. వైద్యం లో మరింత బాధ్యతను పెంచిందని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పెయిన్ క్లినిక్ సేవలు

సయాటికా ట్రీట్‌మెంట్
నెక్ పెయిన్ మేనేజ్‌మెంట్
బ్యాక్ పెయిన్ రిహాబిలిటేషన్
డ్రై నీడ్లింగ్ థెరపీ
న్యూరో ఫిజియోథెరపీ
స్పోర్ట్స్ ఇంజరీ రిహాబిలిటేషన్ పోష్చర్ కరెక్షన్ థెరపీ ద్వారా గుర్తింపు పొందిన

ఎంఏ రాఘవేంద్ర కు శేషవస్త్రం, మొమెంటో, ఫల, పుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మరిన్ని ఉన్నత పురష్కరాలు అందుకోవాలని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు అభినందించారు.

# కోవెలకుంట్ల ఎస్బిఐ ఎటిఎం లలో నో వర్క్ నో కాష్




### వారం రోజులుగా పనిచేయని ఏటీఎంలు ఇబ్బందులు పడుతున్న కస్టమర్స్

**కోవెలకుంట్ల మే 9 నంది పత్రిక** కోవెలకుంట్ల పట్టణంలో ఎస్బిఐ ఏటీఎంలు పనిచేయకపోవడంతో కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా ఈ సమస్య వెంటాడుతున్నప్పటికీ శాఖ యాజమాన్యం దీనిపై సిద్ధ పెట్టకపోవడంతో ఎస్బిఐలో అకౌంట్ ఉన్న కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతిరోజు వారు ఏటీఎం దగ్గరికి వచ్చి కార్డు పెట్టి వేలితో ప్రెస్ చేసినప్పటికీ ఎటువంటి మూమెంట్ లేకపోవడంతో వెనక్కి తిరుగుతున్నారు. ఎందువల్ల ఈ సమస్య ఏర్పడిందని ఎస్బిఐ సిబ్బంది బ్యాంకు కస్టమర్లకు తెలపడం లేదు. దీంతో కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇతర ఏటీఎంలో దగ్గరకు పరుగు పెడుతున్నారు. సమస్యను తీర్చాలని కస్టమర్లు కోరుతున్నారు.



# అక్రమ అడ్మిషన్లు

**జిల్లాలో పేద విద్యార్థుల పాట్లు**

**పక్కదారి పడుతున్న విద్యాహక్కు చట్టం**

**సవాలక్ష ఆంక్షలు పెడుతున్న ప్రయివేట్ యాజమాన్యాలు**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**




**నంద్యాల బ్యూరో మే09 (నంది పత్రిక):–** నంద్యాలకు చెందిన శివ దినసరి కూలీ. ఇతని కుమార్తెకు నంద్యాల లోని ప్రముఖ ప్రైవేట్ పాఠశా లలో ఆర్టీఈ కింద ఒకటవ తరగతిలో సీటు వచ్చింది. ప్రభుత్వం నుంచి మెసేజ్ రాగానే సంబ రపడ్డాడు. స్కూలు వద్ద కు వెళ్లగా యాజమాన్యం సీటు ఇవ్వడానికి అంగీకరించిందికానీ.. ప్రభుత్వం తక్కువ ఫీజు మాత్రమే ఇస్తోంది. కాబట్టి పుస్తకాలు, యూనిఫాం, డ్రైరీ, స్పెషల్ యాక్టివిటీస్ కు రూ.15 వేలు చెల్లించాలి? అంటూ మెలిక పెట్టింది. ఉచిత సీటు అని నమ్మి వస్తే, ఇంత భారం వేస్తారా? అని ప్రశ్నిస్తే, ఇష్ట మైతే చేర్పించండి, లేదంటే లేదు, అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. రూపాయి లేకుండా చదువుకోవచ్చన్న ఆశతో వెళ్తే భారం మోపారని వాపోయాడు. అప్పు చేసి ఫీజు కట్టాలా...? సీటు వదులుకోవాలా..? అని మదనపడుతున్నాడు. బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన రేణుక తన కుమారుడికి ఆర్టీఈ కింద స్థానిక స్కూల్లో సీటు కేటాయించారు. అయితే డాక్యుమెంట్ల వెరిఫికేషన్ దగ్గర ఆమెకు చుక్కలు చూపించారు. రేణుక అద్దె ఇంట్లో ఉంటోంది. ఆమె ఆధార్ కార్డులో పాత అడ్రస్ ఉంది. కానీ ప్రస్తుతం ఉంటున్న ఇల్లు స్కూలుకు కిలోమీటర్ పరిధిలోనే ఉంది. యాజమాన్యం మాత్రం ఆధార్ లో అడ్రస్ మారలే దు.. కాబట్టి మీరు స్థానికులు కాదు. అని కొర్రీ పెట్టింది. ఆమె ప్రస్తుతం ఇంటి రెంటల్ అగ్రిమెంట్, కరెంట్ బిల్లు చూపించినా, మాకు గెజిటెడ్ అధికారి సంతకం ఉన్న పత్రాలు కావాలి, విచారణ అయ్యాకే సీటు ఇస్తామని రోజుల తరబడి తిప్పుకుంటున్నారు. గడువు ముగిసిపోతుండడంతో, తన కొడుకుకు సీటు ఎక్కడ రద్దవుతుందోనని ఆమె ఆందోళన చెందుతు న్నారు. జిల్లాలో వీరిద్దరి పరిస్థితే కాదు.. ఆర్టీఈ కింద సీటు పొందిన దాదాపు 70 శాతం మంది తల్లిదండ్రులు పడరానిపాట్లు పడుతున్నారు. ఉచిత సీటు అని స్కూళ్ల వద్దకెళితే సవాలక్ష ఆం క్షలు పెడుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారు. దీనిపై స్పందించాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విమ ర్శలకు తావిస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన విద్యాహక్కుచట్టం (ఆర్టీటీఈ) అమలులో పెను అడ్డంకులు ఎదురవుతున్నాయి. జిల్లాలో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపు ప్రక్రియ ప్రహసనంగా మారుతోంది. లాటరీలో సీటు దక్కిం దని సంతోషించిన నిరుపేద కుటుంబాలు, ప్రైవేట్ పాఠశాలల గుమ్మం తొక్కగానే తీవ్ర నిరాశకు లోన వుతున్నాయి. యాజమాన్యాలు పేద కుటుంబాల నుంచి భారీగా నగదు డిమాండ్ చేస్తున్నాయి. అడ్మిషన్ ఫీజు, పుస్తకాల యూనిఫాం, ఇతర మౌలిక సదుపాయాలు అంటూ రూ.5 వేల నుంచి రూ.15 వసూలు చేస్తూ ఉన్నారు.

**హెచ్చరికలు నామమాత్రమే**

విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుం టామని చెప్తున్నా, క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. అధికారులు కొన్ని పాఠశాలలకు నోటీసులు ఇచ్చినా, యాజమాన్యాలు ఖాతరు చేయడం లేదు. 'మా పిల్లలకు మంచి చదువు దొరుకుతుందని ఆశించాం, కానీ ఈ వేధింపులు భరించలేకపోతున్నాం. విద్యాశాఖ అధికారులు మాకు న్యాయం చేయాలి' అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలోగా ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నా, యాజమాన్యాల మొండివైఖరి వల్ల పేద విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయి.

**జిల్లా సమాచారం**

ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలు - 144
విద్యార్థులు -- 25720
ప్రైవేట్ ప్రాథమికోన్నతపాఠశాలలు -- 69
విద్యార్థులు -- 1145
ఉన్నత పాఠశాలలు --167
విద్యార్థులు -- 42300
మొత్తం ప్రైవేట్ పాఠశాలలు -- 379
మొత్తం విద్యార్థుల సంఖ్య --70400

## నంద్యాల సమ్మర్ కామెడీ షో పోస్టర్ విడుదల

**ముఖ్య అతిథిగా రావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం**



**నంద్యాల సిటీ బ్యూరో మే 09 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో 24వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న డివైఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న భారీ వినోద కార్యక్రమం "సమ్మర్ కామెడీ షో" కి సంబంధించిన పోస్టర్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాలలోని వారి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల సిటీ ఎస్.కె ఫర్నిచర్ అధినేత సుభాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రజలకు మంచి వినోదాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు . నిర్వాహకులు సుభాన్ మరియు వారి బృందానికి మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కామెడీ షోలో ప్రముఖ టీవీ కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు మరియు సింగర్స్ పాల్గొని ప్రేక్షకులను అలరించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షాఖ సుభాన్, అమీర్, విజయ్ హుస్సేన్ వల్లి తదితరులు పాల్గొన్నారు



## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల మే 9 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని కొత్త ఆర్టిసి బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ను బేతంచెర్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుగ్గన ప్రభాకర్ రెడ్డి వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం లక్ష రూపాయలు వెచ్చించి,ఉచితంగా బేతంచెర్ల ఆర్టిసి కొత్త బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును శనివారం నాడు గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రయాణికులకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి నాయకులు ,మాజీ ఎంపీటీసీ బొంబాయి జాకీర్,మారుతీ శర్మ, రూబెన్,ఎస్ ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గొంతేమ్మ కోరికలు కోరడం లేదు.. సర్వం కోల్పోయాం ఉద్యోగ అవకాశాలు కల్పించండి: శ్రీశైలం ముంపు బాధితులు.



**నందికొట్కూర్ మే 9( నంది పత్రిక)** శ్రీశైలము ముంపు భాదితులు 45 రోజులుగా దీక్షలు చేస్తున్న ముంపు భాదితుల పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు దయ చూపాలని అవసరమైతే దీక్షలో పాల్గొని ఇచ్చిన హామీ జీవో 98 అమలు చేసి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని శ్రీశైలం ముంపు భాదితుడు నెహ్రూనగర్ జయన్న అభ్యర్థించారు. శనివారం శ్రీశైలం నీటిముంపు బాధితులు చేపడుతున్న నిరాహార దీక్షలు 45వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీశైలం నీటిముంపు బాధితుల నాయకులు జయన్న మాట్లాడుతూ మేం గొంతెమ్మ కోరికలు కోరడం లేదని మీరిచ్చిన హామినే నెరవేర్చాలని ముంపు భాదితులను చిన్నచూపు చూడటం మీస్థాయికి తగదని వాపోయారు. ముంపు భాదితుల త్యాగం ప్రపంచంలో ఎవ్వరు చెయ్యలేదని మేం రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడ్డామని, నేడు రాష్ట్రంలో 8 లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు కోటి మందికి తాగునీరు దాదాపు 1470 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో రాష్ట్రం శ్రీశైలం ముంపు భాదితుల త్యాగాల వలననే రాష్ట్రం ముందుకు వెళుతున్నదని ఈ విషయాన్ని పెద్దలు గుర్తెరిగి మాకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నందికొట్కూర్ ప్రజలు మిమ్మల్ని క్షమించరని శ్రీశైలం ముంపు బాధితులు పేర్కొన్నారు. శ్రీశైలం ముంపు భాదితులకు న్యాయం చేస్తే మీరు చరిత్రలో నిలిపోతారని అన్నారు. ఇప్పటికైనా మాకు న్యాయం చెయ్యాలని లేకపోతే ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకుంటామని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు ముఖ్యమంత్రి తో మాట్లాడి హామి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసి ముంపు భాదితులకు ఉద్యోగాలు సాధించాలని ముంపు సభ్యుడు జయన్న అభ్యర్థించారు. ఈ దీక్షలో మౌలాలి, నారాయణ, నాగేంద్రుడు. రాజారావు, నాగసుంఖన్న 'జయన్న 'జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి నేత మాండ్రా



**నందికొట్కూరు మే 9 ( నంది పత్రిక )** పట్టణం లో ఏబీఏం పాలెం మున్సిపాలిటీ 22 వార్డ్ లస్కర్ ఉద్యోగిని మద్దూర్ లక్ష్మిదేవి, క్రీ. శే పకీరయ్య దంపతుల కుమారుడు చిన్న స్వాములు కావ్య ల వివాహ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్,మాజీ కౌన్సిలర్ బొగ్గుల రవణమ్మ, కాటేపోగు నాగసురేష్, ప్రేమ్, అడివప్ప, మేకల సంజీవులు, మద్దూర్ ఉషనయ్య, లింగస్వామి, శ్రీనివాసులు, వెంకట రమణ,నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మే 11న సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్



**శ్రీశైలం మే 09(నంది పత్రిక)** సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా మే 11వ తేదీన దేవస్థానంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలియజేశారు. సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు దాని పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.

ఇందులో భాగంగా రాష్ట్ర దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు మే 11వ తేదీన శ్రీశైలదేవస్థానంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా వారు తెలియజేశారు. ఇందులో భాగంగానే మే 11 వ తేదీన ఉదయం గం. 7.00ల నుంచి గంగాధరమండపం వద్ద కలశయాత్ర ఉంటుందన్నారు. గంగాధరమండపం ప్రారంభమయ్యే ఈ కలశయాత్ర నందిమండపం వరకు, అక్కడి నుంచి మల్లికార్జునసదన్ మీదుగా బయలువీరభద్రస్వామి ఆలయం వరకు మరియు అక్కడి నుంచి తిరిగి గంగాధర మండపం వరకు ఈ కలశయాత్ర నిర్వహించబడుతుందన్నారు.

అనంతరం పంచాక్షరీ మంత్రలేఖనానికి భక్తులకు పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. తరువాత గంగాధర మండపం వద్ద గల ఏర్పాటు చేయనున్న వేదికపై గం. 10.00లకు ఎల్.ఈ.డి స్క్రీన్ నందు జాతీయ కార్యక్రమ ప్రదర్శన ఉంటుందన్నారు. కాగా సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయనున్న వేదిక వద్దనే గం.5.30ల నుంచి శివభజనలు, భక్తిరంజని కార్యక్రమాలు ఉంటాయన్నారు. తరువాత సాయంత్రం గం. 6.30లకు ఓంకారం ప్రాశస్త్యంపై ధార్మిక ప్రవచనం అనంతరం ఓంకార మంత్రజపం ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం రాత్రి గం. 7.30ల నుంచి పేరిణి శివతాండవం ప్రదర్శన ఉంటుందన్నారు. కావున భక్తులందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు తెలియజేశారు.

## సైబర్ క్రైమ్, మహిళా భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై...

**నంద్యాల క్రైం, మే09(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత సైబర్ క్రైమ్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు శనివారం నంద్యాల మూడవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర నంద్యాల పట్టణ కేంద్రంలోని బొమ్మలసత్రం రామలింగారెడ్డి కళాశాల వద్ద మహిళలను సమావేశపరచి సైబర్ క్రైమ్ నేరాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రత శక్తి యాప్, కొత్త చట్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలను నిరోధించాలంటే వ్యక్తిగత నియంత్రణ చాలా అవసరమని తెలియజేస్తూ, ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులనుండి వచ్చే అనుమానాస్పద మెసేజ్ లు కానీ లింకులు కానీ డౌన్లోడ్ చేయరాదని, మీ వ్యక్తిగత సమాచారం ఎట్టిపరిస్థితులలో ఇతరులకు షేర్ చేయరాదని, తెలియజేస్తూ ఎవరైనా సైబర్ క్రైమ్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేసి సహాయం పొందవచ్చును అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు ప్రత్యేకంగా శక్తి యాప్ రూపొందించడం జరిగిందని శక్తి యాప్ ను మీ సెల్ ఫోన్ లో నిక్షిప్తం చేసుకోవాలని తెలియజేస్తూ యాప్ యొక్క ప్రయోజనాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది.



## ప్రతిష్ట మహోత్సవాలకు హాజరైన కాటసాని, పీపీ మధుసూదన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఇతర ప్రముఖులు

**ప్రముఖులను సన్మానించిన కంపరాజు రాజేష్ గౌడ్.**



**శిరివెళ్ల (నంది పత్రిక):–** మండల పరిధిలోని నల్లమల అటవీ సమీపంలో గల మహదేవాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ జీర్ణోద్దరణ నిర్మాణం, పలు దేవతా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల వెంకటరెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ పీపీ మధుసూదన్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి,ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో కంప రాజు రాజేష్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. పలువురు ప్రముఖుల రాకతో రాజేష్ గౌడ్ నివాసం సైతం అతిధుల శోభను సంతరించుకున్నది. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులకు ప్రధాన వేద పండితుల ఆశీర్వాదం తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం కంపరాజు రాజేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఎర్రబోతుల వెంకటరెడ్డిని, కాటసాని తిరుపాల్ రెడ్డిని పి పి మధుసూదన్ రెడ్డిని పట్టు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. గత మూడు రోజులుగా అత్యంత వైభవోపేతంగా ఆధ్యాత్మిక వైభవంగా కొనసాగుతున్న ఆలయ దేవత విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు ఇతర ప్రాంతాల నుండి బంధుమిత్రులు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన ప్రతి ఒక్కరికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అడుగడుగునా చలువ నీటిని సైతం అందుబాటులో ఉంచి దాహం సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. హాజరైన ప్రముఖులకు కంపరాజు రాజేష్ గౌడ్ యూత్ మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సవాల మధ్య ప్రతిష్ట మహోత్సవాలు దిగ్విజయంగా కొనసాగాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# పవన్ కళ్యాణ్‌ను విజయ్‌తో పోల్చడం అవివేకం

## జనసేన నేత శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల,మే 9(నంది పత్రిక ):**కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఈరోజు పలు రాజకీయ అంశాలపై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.వివరాల్లోకి వెళితే.. తమిళనాడు రాజకీయాలను వేదికగా చేసుకుని కొంతమంది వ్యక్తులు అక్కడి నటుడు విజయ్‌ను, ఆంధ్రప్రదేశ్‌లోని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో పోల్చి మాట్లాడడం పూర్తిగా అవివేకమని ఆయన అన్నారు. తమిళనాడులో ఇప్పటికే రెండు ప్రధాన రాజకీయ పార్టీలు బలంగా ఉన్నప్పటికీ ప్రజల ఆశలను పూర్తిగా నెరవేర్చలేకపోయాయని, అందువల్ల కొత్తగా వచ్చిన విజయ్‌కు ప్రజలు అవకాశం ఇస్తున్నారని తెలిపారు.తమిళనాడులో కుల, మత రాజకీయాల కంటే మానవత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని, అలాంటి పరిస్థితులను పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణంతో పోల్చడం సరైనది కాదని శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు.అలాగే చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ గురించి ప్రస్తావిస్తూ, 2009లో తక్కువ సమయంలోనే ఆ పార్టీ 18 సీట్లు గెలుచుకున్నప్పటికీ తరువాత విలీనం కావడం ప్రజల్లో నిరాశ కలిగించిందన్నారు. అదే పరిస్థితి మళ్లీ రాకూడదనే సంకల్పంతోనే 2014లో జనసేన పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.2014లో జనసేన ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకుండా బీజేపీ, టీడీపీ కూటమికి మద్దతు మాత్రమే ఇచ్చిందని, అనంతరం 2019లో ఒంటరిగా పోటీ చేసినప్పటికీ ప్రజారాజ్యం ప్రభావం కారణంగా కొంతమంది ప్రజలు అనుమానంతో చూశారని, అందువల్ల ఆశించిన ఫలితాలు రాలేదన్నారు.రెండు చోట్ల ఓడిపోయినప్పటికీ పవన్ కళ్యాణ్ వెనక్కి తగ్గలేదని, 2019 నుంచి 2024 వరకు రైతులు, వరద బాధితులు, మత్స్యకారులు మరియు సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని లక్ష్మయ్య పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు స్పందించని సందర్భాల్లో కూడా పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు.150 సీట్లు గెలుచుకున్న పార్టీలు కూడా ప్రజల సమస్యలపై ముందుకు రాని సమయంలో, ప్రతిపక్షంలో ఉన్న జనసేన పార్టీ ప్రజల్లోనే ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రైతుల సమస్యల నుంచి వరద బాధితుల వరకు అనేక అంశాల్లో పవన్ కళ్యాణ్ సహాయం చేశారని చెప్పారు.2019 ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా అనేక విమర్శలు, అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ వాటిని తట్టుకుని ప్రజల కోసమే పనిచేశారని, ప్రజలు ఇవన్నీ గమనించారని తెలిపారు. అందుకే 2024 ఎన్నికల్లో జనసేన పార్టీకి విశేష ప్రజాదరణ లభించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు కూడా పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ఆశిస్తూ ఉన్నారని,

2029లో ఆంధ్రప్రదేశ్‌కు ఇటువంటి నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు."ఎక్కడ తగ్గాలో కాదుడ ఎక్కడ నెగ్గాలో తెలిసినవాడే నిజమైన నాయకుడు" అని వ్యాఖ్యానించిన శీలంశెట్టి లక్ష్మయ్య, ప్రజల కోసం పని చేసే నాయకుడిగా పవన్ కళ్యాణ్ నిలిచారని పేర్కొన్నారు. చివరగా "జై జనసేనడ జైహింద్డ జైభీమ్" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి...

### రహదారి ప్రమాదాలు ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన



**నంద్యాల క్రైం, మే09(నంది పత్రిక):-** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో మరియు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్ల వద్ద,రద్దీ ప్రదేశాలలో, బ్లాక్ స్పాట్ల వద్ద విజిబుల్ పోలీసింగ్ మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

**పోలీసు వారి ముఖ్య సూచనలు .**

**మైనర్లకు వాహనాలు వద్దు:** 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు/సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ & సీట్ బెల్ట్ తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం.వేగం & లోడ్ నియంత్రణ: వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. మరియు వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు .

**డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు:** మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

**సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు** వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**త్రిబుల్ రైడింగ్ చేయరాదు** మోటర్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు త్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. జీవితం మీది రక్షణ మీ చేతుల్లోనే! అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. రోడ్డుభద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాన విధించడం జరిగిందన్నారు.

# నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు.



**నందికొట్కూరు మే 9( నంది పత్రిక )** జిల్లా డిప్యూటీ కమిషనర్ అప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం నందికొట్కూరు మండల పరిధిలోని కొల్లబావాపురం గ్రామ సమీపంలో సుంకులమ్మ దేవర సందర్భంగా అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ ఎస్సైలు బి శ్రీనివాసులు, ఎస్ ఎండి జఫ్రుల్లా, తన సిబ్బందితో కలిసి నాటు సార తయారీ స్థావరాలపై దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో 250 లీటర్ల బెల్లం ఉట, 15 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు ఎస్ఎండి జఫ్రుల్లా, శ్రీనివాసులు మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా నాటసార తయారుచేసిన, విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ పద్మనాభం, డి మధుసూదన్, ప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగారాణా ప్రతాప్ సింగ్ జయంతి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో..** స్థానిక నగరంలోని నగరేశ్వర స్వామి దేవస్థానం నుండి రాణా ప్రతాప్ సింగ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బొందిలి సంఘం చైర్మన్ డి విక్రమ్ సింగ్ రాణా ప్రతాప్ సింగ్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు ఈ శోభాయాత్ర పాత బస్టాండ్ నుండి కంట్రోల్ రూమ్ దాకా నిర్వహించబడునని తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొందిలి కులానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వము తన సహాయ సహకారాలు అందిస్తుందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పొందిలి సంఘం చైర్మన్ డి విక్రమ్ సింగ్ మరియు రాఘవేంద్ర సింగ్ మహేష్ సింగ్ గోవింద్ సింగ్ పాల్గొనడం జరిగినది.

# నేడే రుద్రవరంలో ఇస్తామా వేడుకలు.

**రుద్రవరం ప్రతినిధి మే 09 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం లోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో నేడు ఇస్తామా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సహకార శాఖలో పారదర్శకంగా ప్రమోషన్లు, పోస్టింగులు

**- ఉద్యోగులకు సమయానికి పదోన్నతులు**

**- వారి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- వ్యవసాయ,సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, బ్యూరో చీఫ్ మే 9నంది పత్రిక** సహకార శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది వివిధ కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, పదోన్నతులు పొందిన ఉద్యోగులు విజయవాడలో వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు పదోన్నతులు త్వరితగతిన మంజూరు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేసినందుకు ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రమోషన్లు పొందిన ఉద్యోగుల అభ్యర్థన మేరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి ఉద్యోగులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడమే కాకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు సానుకూల వాతావరణంలో పనిచేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే సహకార శాఖలో వివిధ కేడర్ల ఉద్యోగులకు జారీ చేసిన ప్రమోషన్లలో 100 శాతం పారదర్శకత పాటించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో సహకార శాఖలో వివిధ కేడర్లలో దాదాపు 350కు పైగా ప్రమోషన్లు కల్పించబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ప్రమోషన్ ప్రక్రియ అమలు చేయడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతమైందన్నారు. అలాగే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇచ్చిన ఆదేశాలతో ప్రమోషన్లు, పోస్టింగులు అత్యంత పారదర్శకంగా అమలయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జీసీబీవీ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి. విజయ్ కుమార్, పి. రాజశేఖర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి. సందీప్, సహా అధ్యక్షుడు యు. రమేష్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు వై. యేసు కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి ఎస్. భావనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలను మరింత ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా నిర్వహిస్తాం

**రాష్ట్రంలోని జీర్ణోద్ధరణ దశలో ఉన్న 6200 దేవాలయాలలో ధూప ,దీప, నైవేద్యాలు కోసం అర్చకులకు ఏటా రూ.74. 74 కోట్లు**

**రాష్ట్రంలోని 27 వేల ఆలయాలకు పూర్వవైభవం తీసుకువస్తాం**

**సనాతన ధర్మాన్ని పరిరక్షించడం కోసం రాష్ట్రంలో ఆలయాలు లేని కుగ్రామాలు, కాలనీలలో 5 వేల భజన మందిరాలు నిర్మిస్తాం**

**ద్వారకాతిరుమలలో పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మే, 9నంది పత్రిక :** గోదావరి పుష్కరాలను మరింత ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా నిర్వహిస్తామని, ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ద్వారకాతిరుమల దేవాలయంలో 29 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన పలు పనులను మంత్రి శనివారం ప్రారంభించిన అనంతరం ఆకాశరాజు అతిధి గృహంలో పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు 2027 జూన్, 26 నుండి జులై, 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, పుష్కరాలకు 12 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా అని మంత్రి చెప్పారు. భక్తుల సంఖ్యకు తగిన రీతిలో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి సమీక్షిస్తారన్నారు. పుష్కరాలలో భక్తులకు స్నాన ఘట్టాలు, పిండ తర్పణాలు ఘాట్లు, ఆయా ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధి, తదితర పనులపై ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాలలోని 43 ఆలయాలను 54. 71 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో దేవాలయాలకు సంబంధించి ఎన్నికలలో ఇచ్చిన 11 హామీలను నెరవేర్చామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సనాతన ధర్మ పరిరక్షణ చర్యలతో రాష్ట్రంలోని దేవాలయాలలో 35 శాతం మందికి పైగా భక్తులు పెరిగారన్నారు. రాష్ట్రంలోని జీర్ణోద్ధరణ దశలో ఉన్న 6200 దేవాలయాలలో ధూప ,దీప, నైవేద్యాలు కోసం అర్చకులకు ఏటా రూ.74. 74 కోట్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 27 వేల ఆలయాలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని , ఇంతవరకు 691 దేవాలయాల అభివృద్ధికి 812. 67 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంలో హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడం కోసం ఆలయాలు లేని కుగ్రామాలు, కాలనీలలో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రాష్ట్రంలో 5 వేల భజన మందిరాలు (చిన్న దేవాలయాలు) నిర్మిస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గంలో 25 నుండి 30 వరకు నిర్మిస్తామని, స్థానిక శాసనసభ్యులు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 5 సెంట్లలోపు 20 లక్షల రూపాయలు, 5 నుండి 9 సెంట్ల లోపు ఆలయాల నిర్మాణానికి 30 లక్షలు, 15 నుండి 20 సెంట్ల లోపు స్థలంలో నిర్మించే భజన మందిరాలకు 40 లక్షల రూపాయలు అందిస్తామని, ఏ దైవం ఆలయం నిర్మించాలన్నది స్థానిక పెద్దలు నిర్ణయించుకొంటే, దాని ప్రకారం నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు 1059 భజనమందిరాలకు ప్రతిపాదనలు అందాయని, వీటికి 181. 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నేటి యువత వేదం అభ్యసించేందుకు ముందుకు రావడంలేదని, వేదపండితులు కూడా తమ పిల్లలకు వేదం నేర్పించేందుకు సుముఖత చూపడంలేదన్నారు. రాష్ట్రంలో వేదపండితులు తగ్గకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వేదం చదివే విద్యార్థులకు వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చేవరకు 3 సంవత్సరాలపాటు నెలకు 3 వేల రూపాయలు భృతి కింద ఇస్తున్నామన్నారు. దేవాదాయ చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ద్వారకాతిరుమల, ఐ.ఎస్. జగన్నాధపురం , పోలవరం ప్రాజెక్ట్ వరకు గల ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు దర్శించేందుకు ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు ఆలోచనలో ఉందన్నారు. ఐ.ఎస్. జగన్నాధపురం లో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కొండపైకి రోడ్డు నిర్మాణాణం, ఆలయ అభివృద్ధిని 3. 75 కోట్ల రూపాయలతో చేపట్టామన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల గిరి ప్రదిక్షణాలకు రోడ్డు మార్గాలు నిర్మిస్తున్నామన్నారు. రామతీర్థం గిరి ప్రదిక్షణకు రోడ్డు నిర్మించామని, అదేవిధంగా శ్రీకాళహస్తిలో 20 కోట్లతో గిరిప్రదిక్షణ మార్గానికి అవసరమైన రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 9. 5 లక్షల కోట్ల రూపాయల అప్పులను కూటమి ప్రభుత్వానికి అందించిందని,దీనికి ఏటా 1.40 లక్షల కోట్ల రూపాయలు వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. ఇంతటి ఆర్థిక ఇబ్బందులు, నిధులు కొరత ఉన్నప్పటికీ దైవ సేవకు ఎటువంటి నిధులు కొరత లేకుండా దేవాలయాలకు సంబంధించి ఇచ్చిన 11 హామీలను నెరవేర్చమన్నారు. రాష్ట్రంలోని 967 ఆలయాల పాలకవర్గాలను ఏర్పాటుచేయవలసి ఉందని, ఇంతవరకు 452 దేవాలయాలకు పాలకవర్గాల ఏర్పాటు వివిధ దశలలో ఉన్నాయన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, వంశ పారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ రాజా సూరానేని వెంకట సుధాకరరావు, అనువంశిక ధర్మకర్త సూరానేని నివృతిరావు, ప్రభృతులు ఉన్నారు.



# దుగ్గిరాలలో ఆధ్యాత్మిక వైభవం





**శాస్త్రోక్తంగా శ్రీ మదనగోపాల స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం..**

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ - రాధారాణి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన ప్రతిష్టాపన మహోత్సవాలు..**

**నియోజకవర్గ ప్రజల సంక్షేమం, గ్రామాల సుభిక్షం కాంక్షిస్తూ యజ్ఞ క్రతువుల్లో పాల్గొన్న ఎమ్మెల్యేచింతమనేని దంపతులు..**

**పలు ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో పోటెత్తిన దుగ్గిరాల - ఘనంగా అఖండ అన్న సమారాధన.**

**దెందులూరు బ్యూరో చీఫ్ మే 9నంది పత్రిక** పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో శనివారం ఉదయం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరియు వారి ధర్మపత్ని రాధారాణి సహకారంతో మరియు వారి ఆధ్వర్యంలో "శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాల స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది.. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు పెద్దన్నలా అండగా నిలిచి, ఈ అద్భుత ఆధ్యాత్మిక ఘట్టాన్ని సాకారం చేశారు.స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి, శనివారం ఉదయం గం. 10:38 నిమిషాలకు శ్రవణా నక్షత్ర యుక్త కర్కాటక లగ్న శు భ పుష్కరాంశము నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాల స్వామి వారి ఆలయ విమాన గోపుర, ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభ, ద్వారపాలక మరియు మూల మూర్తుల ప్రతిష్టాపన జరిగింది. వీటితో పాటు పరివార దేవతా ప్రతిష్టాపన, బలిపీఠం, యంత్ర స్థాపన, బింబ స్థాపన మరియు జీవకల వాహనం వంటి పవిత్ర క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన పూర్ణహుతి, గో దర్శనం, ప్రథమ అర్చన, శాంతి కళ్యాణం వంటి యజ్ఞ యాగాది క్రతువుల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దంపతులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా విరాజిల్లాలని కాంక్షిస్తూ వారు అగ్ని దేవునికి, యజ్ఞ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన వేద ఆశీర్వచనం, నీరాజన మంత్ర పుష్పాలు మరియు దీక్షా విసర్జన కార్యక్రమాలతో ప్రతిష్టాపన మహోత్సవం సంపూర్ణమైంది. మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులందరికీ అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఇతర ప్రాంతాల నుంచి సైతం భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాగ బ్రహ్మగా వ్యవహరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దంపతులను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన పురాతన ఆలయానికి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయాల రక్షణ మరియు ధర్మ పరిరక్షణే కూటమి ప్రభుత్వ ఆశయమని, భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని పురాతన ఆలయాల అభివృద్ధికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామసీత, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బోప్పన సుధ, రిటైర్డ్ ఎస్పి నక్క సూర్యచంద్రరావు, గ్రామస్తులు బత్ర నాని, వడ్లపట్ల శ్రీనివాస్, చింతమనేని కృష్ణారావు, చింతమనేని శివగోపాల్, ఆలయ కార్యనిర్వాహక అధికారి ముదలవలస రాధ, కూటమి నాయకులు కమ్మ శివరామకృష్ణ, వేగుంట సురేష్ బాబు, దశరథ రామయ్య ( పెరుగు గూడెం) సహా పలువురు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..





# శ్రీవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**ఏలూరు, బ్యూరో చీఫ్ మే, 9 నంది పత్రిక** : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం ద్వారకాతిరుమల చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ద్వారకాతిరుమలలో శ్రీ వెంకటేశ్వం స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం శ్రీవారి ఆలయానికి విచ్చేసారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, వంశ పారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ రాజా సూరానేని వెంకట సుధాకరరావు, అనువంశిక ధర్మకర్త సూరానేని నివృతిరావు, ప్రధానార్చకులు పి .వి.ఎస్.ఎస్.ఆర్.జె. ఆచార్యులు , దేవాదాయ శాఖ సంయుక్త కమీషనరు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు, ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు స్వామివారి అంతరాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచన మండపంలో వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని, స్వామి వారి ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, డిఎస్పీ శ్రావణ్ కుమార్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సిహెచ్. హనుమంతరావు, వై. శ్రీనివాసరావు సిహెచ్. శివకృష్ణ బ్రహ్మయ్య, పి . శ్రీనివాసరెడ్డి,

ఏ . సత్యనారాయణ, కె. సురేష్ కుమార్, ఏ . సత్యనారాయణ, పి . వెంకటచారిత, కె. సత్యవతి, యూ.కె. సుహాసిని, హెచ్. వీరభద్రరావు, కె. కళావతి, సిహెచ్.సుశీల, కె. నాగసీత, బి. ప్రమీల, కె. మధులత, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ క్రషర్ మిల్లును సీజ్ చేయాలి

## సీపీఐ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం చింతపల్లి గ్రామ శివారులో దశాబ్దాలుగా సాగుతున్న అక్రమ క్రషర్ మిల్లు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, వెంటనే దానిని సీజ్ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక గ్రామాల బాధితులతో కలిసి క్రషర్ కంకర మిల్లును సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రషర్ నిర్వాహకులు అధికారుల నుండి కేవలం రెండు ఎకరాల వరకు మాత్రమే అనుమతి పొంది, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ పనులు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో బ్లాస్టింగ్ చేయడం వల్ల కూతవేటు దూరంలో ఉన్న చింతపల్లి, కొత్తూరు, సి. కందికొండ స్టేజీ గ్రామాల్లోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పగులుతున్న ఇండ్ల స్లాబ్‌లు..** బ్లాస్టింగ్ ధాటికి గ్రామాల్లోని నివాస గృహాలు కంపించిపోతున్నాయని, ఇండ్ల స్లాబ్‌లు పగిలిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన ఆయన, బాధితుల గోడును అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా ప్రజలు ఆందోళనలు చేస్తున్నా, ఫిర్యాదులు అందుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక మర్మమేమిటి అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా సాగుతున్న

ఈ దందాను అరికట్టాలని, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్నకు మాతృ వియోగం



**మంత్రాలయం , మే 9,** - మండల పరిధిలోని మాలపల్లి గ్రామ టీడీపీ నేత , కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న తల్లి నాంచారమ్మ (75)గత రాత్రి ( శుక్రవారం) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి మలపల్లి గ్రామానికి చేరుకుని నాంచా రమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లక్ష్మన్న మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన తో పాటు మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.లి

# దళిత హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది.. కడప సభలో స్పష్టం



**బద్వేల్, మే 9 (నంది పత్రిక ):** కడప జిల్లా పాత రిమ్స్ బీసీ భవన్‌లో దళిత క్రైస్తవ సమ్మేళన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జి చెన్నయ్య వర్గం జిల్లా అధ్యక్షుడు జేష్ఠది భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు బేరీ అహరోన్, హ్యూమన్ రైట్స్ నాయకుడు వెంకటన్న పాల్గొన్నారు. సభకు మహాజనరాజ్యం పార్టీ నాయకుడు సంగటి మనోహర్ ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు హర్ష కుమార్ హాజరయ్యారు. దళిత సమస్యలపై ఆంధ్రప్రదేశ్‌లో నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా హర్ష కుమార్‌ను సభలో ప్రశంసించారు. కార్యక్రమంలో పాస్టర్లు, ప్రజా సంఘాల నాయకులు, సీపీఐ నాయకులు, అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.



# కణిక ఈ వారం అమ్మమ్మ గారిల్లు విజేతలు




**హైదరాబాద్, మే 09** కణిక సాహిత్యం సామాజిక సేవ-విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమాదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితల పోటీలో నిర్వాహకులు సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈ వారం మగువా.. ఓ మగువా! "అమ్మమ్మ గారిల్లు" అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో ప్రథమ స్థానంలో బళ్లమూడి నాగరాజు,ద్వితీయ స్థానంలో విజయ కుమారి,తృతీయ స్థానంలో గుడ్ల మధు మురళి,డా. పి. పద్మావతి ఈవారం విజేతలుగా నిలిచారని ప్రముఖ రచయిత్రి మోటివేషన్ స్పీకర్, రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి బాధ్యతని అన్నారు. మా సంస్థ నుండి విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, సేవలందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య నీలిమ, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం గుంటూరు తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు భారీ శుభవార్త




**నంద్యాల ప్రతినిధి. మే 09 . (నంది పత్రిక ):**తిరుచ్చిరాపల్లి వరకు రైలు పొడిగింపుకు ఆమోదం ప్రజల దీర్ఘకాల ఆకాంక్ష నెరవేరింది. భారత ప్రభుత్వ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆమోదంతో 17261/17262 గుంటూరు తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలును ఇకపై తిరువన్మలై మీదుగా తిరుచ్చిరాపల్లి వరకు పొడిగించనున్నట్లు అధికారికంగా ప్రకటించబడింది.ఈ నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల మధ్య ప్రయాణించే వేలాది మంది ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలగనుంది. ముఖ్యంగా భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు వ్యాపార వర్గాలకు ఈ రైలు విస్తరణ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. అలాగే యశ్వంత్‌పూర్ హోసూర్ మేమూ రైళ్లను కూడా పెరియా నాగ తునై వరకు పొడిగించేందుకు అనుమతి లభించింది.ఈ సందర్భంగా ప్రజలు, రైల్వే ప్రయాణికులు మరియు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర రైల్వే మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల అభివృద్ధికి రైల్వే శాఖ మరో ముందడుగు!

# మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో పేదలకు కంటి వెలుగులు





## ధర్మవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వందలాది మందికి ప్రయోజనం

## 396 మందికి విజయవంతమైన క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు

## 370 మందికి ఉచితంగా ఖరీదైన కంటి అద్దాల పంపిణీ

## ఒక్కో లబ్ధిదారికి రూ.3000 విలువైన కంటి అద్దాలు

**ధర్మవరం,బ్యూరోచీఫ్ మే 9నంది పత్రిక** : ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలనే సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వందలాది మంది పేద ప్రజలకు కొత్త వెలుగులు ప్రసాదించబడుతున్నాయని మంత్రి కార్యాలయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. సంస్కృతి సేవా సమితి సహకారంతో, శంకర నేత్రాలయ (శంకర నేత్రళయ యు ఎస్ ఏ) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ( ఎం ఈ ఎస్ యు) ద్వారా గత నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 1000 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొంది. అందులో కంటిశుక్లం సమస్యతో బాధపడుతున్న 396 మందికి అత్యాధునిక పద్ధతిలో క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించింది. శస్త్రచికిత్సలు అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన తదుపరి వైద్య సేవలను కూడా అందిస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ క్రమంలో శనివారం ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో శంకర నేత్రాలయ నిపుణులైన వైద్యులచే రెండో విడత ఫాలోఅప్ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వివరించింది. ఈ పరీక్షల్లో భాగంగా 200 మంది లబ్ధిదారులను వైద్యులు పరిశీలించగా, వారిలో 190 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించినట్లు పేర్కొంది. వారికి తగిన విధంగా ప్రత్యేక లెన్స్‌ల కొలతలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే మొదటి విడతలో ఎంపికైన లబ్ధిదారులతో కలిపి మొత్తం 370 మందికి జూన్ 24న ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఒక్కో కంటి అద్దం విలువ దాదాపు రూ.3000 వరకు ఉంటుందని, ఇంత ఖరీదైన అద్దాలను పూర్తిగా ఉచితంగా అందించడం సేవా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన విశేష చర్యగా పేర్కొంది. అదేవిధంగా పరీక్షలు నిర్వహించిన 200 మందిలో మరింత ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన 10 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు వెల్లడించింది. అక్కడ వారికి అవసరమైన అధునాతన చికిత్సలు, వైద్య సేవలు అందించనున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో నాణ్యమైన కంటి వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొంది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు, మందులు, తదుపరి వైద్య పరీక్షలు, ఖరీదైన కంటి అద్దాలు వరకు అన్నీ ఉచితంగా అందించడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది.



# కొత్తూరు సుబ్బరాయునిలో దినసరి వేతన సిబ్బంది ఆకస్మిక మృతి..!



**నంది పత్రిక. పాణ్యం. మే 9** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రతి ఆది, మంగళ వారముల యందు దినసరి వేతనం పై పని చేయుచున్న ఇద్దరు సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. కౌలూరు గ్రామానికి చెందిన మునిస్వామి (50), కొత్తూరు గ్రామానికి చెందిన జి.లక్ష్మి రమణ (70) ఆకస్మికంగా మృతి చెందారు. వారికి ఈవో రామక్రిష్ణ ఆదేశముల మేరకు దేవస్థాన అధికార సిబ్బంది 10వేల రూపాయలు దహన సంస్కారము నిమిత్తము కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి మృతి పట్ల ఆలయ అర్చకులు సిబ్బంది సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.





**కేసముద్రం, మే 09(నంది పత్రిక)**:కేసముద్రం మండలంలో పలు వివాహాలకు బిఆర్ఎస్ నాయకులతో హాజరైన మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. మున్సిపల్ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో కల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సింగంశెట్టి ఏకాంతం అన్న కూతురు శ్రీనిఖిత, అమీనాపురానికి చెందిన శీలం శ్రీనివాస్ కూతురు ప్రవళికల వివాహం సందర్భంగా వారిని ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కేసముద్రం మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, కౌన్సిలర్ శరత్ యాదవ్, మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుగులోత్ వీరు నాయక్, తరాల సంపత్, లింగాల పిచ్చయ్య, కూన భద్రాద్రి, చంద గోపి, దామరకొండ ప్రవీణ్ కుమార్, కముటం స్వామి, కుదురుపాక ఉపేందర్, ఎర్రంశెట్టి అశోక్, చిరగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రక్షణా చర్యలు చేపడుతున్నాం...!





## అల్లర్లకు కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

## మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్

**కడప, బ్యూరో చీఫ్ మే 9 :నంది పత్రిక** జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా.. గట్టి భద్రతా, రక్షణా చర్యలను పటిష్టం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్లో శనివారం ఉదయం చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్, జెసి డా. నిధి మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఆకొంతమంది అసాంఘిక దుష్టశక్తుల ప్రభావం వల్లనే సల్మాన్ పేటలో అల్లర్లు చోటు చేసుకున్నాయని, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప నగరాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం యాదృచ్ఛికంగా జరిగినవి అన్నారు.

ప్రజలను వెంటనే ప్రభావితం చేసే.. సోషల్ మీడియా ద్వారా కొంత అవాస్తవ ప్రచారం ప్రజల్లోకి వెళుతోందని... వాస్తవాలను అందించేలా సామాజిక మాధ్యమాలు ఉండాలి తప్ప.. ప్రజలను భయగోళిపేలా, రెచ్చగొట్టేలా వుండకూడదన్నారు. సోషల్ మీడియాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు.చిన్నపాటి సున్నితమైన అంశాలు మత పరమైన మనోభావలను దెబ్బతీసేలా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం.. కడప నగర శాంతికి ఒక కళంకం లాంటిది అన్నారు. సంఘటన సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి గట్టి భద్రతా చర్యలను చేపట్టిందన్నారు. అల్లర్లను అణచి వేసే ప్రయత్నంలో రక్షణా దళ సిబ్బంది కూడా కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు.ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విగాదం కలగంచకుండా ప్రశాంత వాతావరణము జిల్లాలో కల్పించే విధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రక్షణ చర్యలను ఏర్పాటు చేశామన్నారు. అల్లర్లకు కారణమైన వాటిపై చర్యలు తీసుకుని భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు తావులేకుండా చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసి.. అల్లర్ల ప్రభావం, ఉనికి ఎక్కడా కనిపించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సమైఖ్య భావంతో నడిచేలా... చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్, ఎస్పీలు తెలిపారు. జిల్లా, నగర ప్రజలకు ఎలాంటి శాంతికి విగాధం లేకుండా జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం అన్ని రకాల చర్యలు .





# ప్రధాని మోదీ బహిరంగ సభ.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు: సీపీ సుమతి



**హైదరాబాద్, బ్యూరో చీఫ్ మే 9: నంది పత్రిక** రేపు హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై నగర పోలీస్ కమిషనర్ సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. రేపు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (ఙ=) కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు

# మనందరి మొదటి శత్రువు బీజేపీయే..

## కలిసి పోరాడుదాం: మమతా బెనర్జీ పిలుపు

మనందరి మొదటి శత్రువు బీజేపీయేనని, కాబట్టి అందరం కలిసి ఆ పార్టీపై పోరాటం చేద్దామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. సువేందు అధికారి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, బీజేపీని వ్యతిరేకించే పార్టీలన్నీ ఏకం కావాలని సూచించారు.

విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలు కూడా మద్దతివ్వాలని కోరారు. బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే వామపక్షాలు, ప్రతిపక్షాలతో పాటు జాతీయ పార్టీలు కూడా కమలం పార్టీపై పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అని ఆలోచించే సమయం ఇది కాదని అన్నారు. మనందరి మొదటి శత్రువు బీజేపీయే అన్నారు. బీజేపీ వంటి దుష్ట శక్తులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని విమర్శించారు.

తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు తనతో మాట్లాడారని వెల్లడించారు. తాను ఎవరి సానుభూతిని కోరుకోవడం లేదని, యుద్ధంలో ఎవరు గెలుస్తారనేది భవిష్యత్తు నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ పార్టీకి అన్యాయం జరిగిందని మమతా బెనర్జీ ఆరోపించారు.



# కడప మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది..!





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడపలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం**

**జిల్లా ఎస్పీతో కలిసి.. జిల్లా శాంతి కమిటీ సమావేశం**

**కడప,బ్యూరో చీఫ్ మే 9 నంది పత్రిక** : కడప నగరం ఎప్పటి నుంచో మతసామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తోందని, అలాంటి ప్రాంతంలో విద్వేషాలకు, అల్లర్లకు తావిచ్చే దుష్టశక్తులను ఏమాత్రం ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. కడప నగరంలోని అల్మాస్‌పేట సర్కిల్ వద్ద చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో.. శనివారం రాత్రి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తో కలిసి.. జిల్లాలోని అన్ని మతాల సంఘ పెద్దలతో జిల్లా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మతాల పండుగలు, ప్రార్థనలకు నిలయమైన కడప నగరంలో పరమత ద్వేషాలకు ఎప్పుడూ తావులేదని స్పష్టం చేశారు. రేపటి హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని యువత ర్యాలీ చేపట్టే క్రమంలో కొన్ని అవాంఛిత పోస్టర్లు తెరపైకి రావడం, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం జరగడం బాధాకరం అన్నారు. గతంలో కడప చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరిగిన దాఖలాలు లేవన్నారు.

ప్రధానంగా నగరంలోని అల్మాస్ పేటలోని సర్కిల్ కు ఒక పేరును పెట్టుకునే విషయమై ఇరు మతాలకు చెందిన స్థానిక ప్రజలు చిన్నపాటి వాగ్వాదంతో ముందుకు రావడం, వారికి కొందరు స్వార్థపరులు వారివారి స్వంత ప్రయోజనాల కోసం అసాంఘిక దుష్ట శక్తులుగా రెచ్చగొట్టే చర్యలతో.. ప్రజల మనోభావాలను ప్రభావితం చేసేలా ప్రవర్తించడం వల్లనే.. ఈ అవాంఛిత అల్లర్లు జరిగాయని స్పష్టం అవుతోందన్నారు. అల్మాస్ పేట సర్కిల్ కు సంబంధించి గత కొన్నేళ్లుగా ఒక పేరును ప్రతిపాదిస్తున్నట్లు అధికారికంగా ఎలాంటి రికార్డులు కానీ, వినతులు కానీ అందిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. నగర పాలక సంస్థలో కూడా ఎలాంటి ప్రతిపాదన కానీ, ఆమోదాలు కానీ లేవని స్పష్టం చేశారు.కుల, మత భేదాలకు అతీతంగా అన్నదమ్ముల్లా జీవించడం కడప సంస్కృతి అని, అలాంటి శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం సహించదన్నారు. మతసామరస్యాన్ని దెబ్బతీసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా కొంతమంది అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలు వ్యాప్తి చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.చిన్న చిన్న సున్నితమైన అంశాలను మతపరమైన ఘర్షణలుగా మలచే ప్రయత్నాలు చేయడం, అందులో యువత ప్రధాన భూమిక పోషించడం దురదృష్టకరం అన్నారు. ఇలాంటి సంఘటనలు కడప నగర ప్రతిష్టకు ఒక కళంకమని, సామాజికంగా ఇలాంటి చర్యలు వల్ల ఎలాంటి ప్రయోజనాలు వుండవన్నారు. ప్రజలు ఎవరూ వదంతులను నమ్మకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం కడప ప్రత్యేకత అని, ఆ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల ప్రతినిధులు కూడా మతసామరస్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... రాజకీయ ప్రయోజనాల కోసం మత ఘర్షణలను ప్రేరేపించడం సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ఐక్యతకు ప్రతీక అయిన కడపలో విద్వేషాలకు స్థానం లేదని, అల్లర్లకు పాల్పడిన వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేవలం సోషల్ మీడియా ద్వారా ప్రసారమై ప్రజలను తప్పుడు దోవ పట్టిస్తున్న వారు.. కేవలం వారి స్వంత, స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే మతాన్ని అడ్డు పెట్టుకుని అసాంఘిక ఆటలు ఆడుతున్నారని గుర్తించడం జరిగిందన్నారు. ఈ రోజు జరిగిన ఘటనలో ఇరువర్గాలను శాంతింపజేసే ప్రయత్నంలో పోలీసు అధికారులు గాయపడటం బాధాకరమన్నారు. ఈ విషయాన్ని కూడా తీవ్రంగా పరిగణలోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు యువతను దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులు, మత పెద్దలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా చాలా అడ్వాన్సు లో ఉండడం, అసత్య ఆరోపణలు, అసత్య ప్రచారాలతో పోస్టులు చేయడం, ప్రజలను పక్కదోవ పట్టించే బ్యానర్లు, ప్రచారాలు చేసే చర్యలపై పోలీసు యంత్రాంగం చట్టపరంగా వ్యవహరిస్తుందన్నారు. అల్మాస్ పేట సర్కిల్ కు ఏ ఒక్క మతపరమైన పేరు మార్పునకు కానీ, ఏ ఒక్క రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా గానీ పేరు మార్చుకునే హక్కు లేదని తేల్చి చెప్పారు. కడప గడ్డపై ఎప్పటికీ సామరస్యపు జెండానే ఎగరాలని, విద్వేషాలకు చోటు ఉండకూడదన్నారు. ప్రజలందరూ సంయమనంతో వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మతపెద్దలు, శాంతి కమిటీ సభ్యులు అల్మాస్ పేట సర్కిల్ కు సంబంధించి.. పేరు మార్పును ఆకాంక్షించే వారి తరపు అభిప్రాయాలను, సలహాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లాలోని హిందు, ముస్లిం మత పెద్దలు సామాజిక సంఘాల పెద్దలైన శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తాం

**బస్సు ప్రమాదాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**క్షతగాత్రులను పరామర్శించిన**

**ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్**

**మిరియాల శిరీషాదేవి**



**రంపచోడవరం బ్యూరో చీఫ్ మే 9నంది పత్రిక** బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధి కారులకు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. భద్రాచలం నుండి కాకినాడ వెళ్తున్న బస్సు చిన్న గెద్దాడ వద్ద శనివారం ప్రమాదానికి గురైంది. సదరు సంఘటన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హుటాహుటీన రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆమె పరామర్శించారు. గాయపడ్డ ప్రతీ క్షతగాత్రుని వద్దకు వెళ్ళి పరామర్శించారు. వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎలాంటి మెరుగైన వైద్యం అవసరం అయితే రాజమండ్రి, కాకినాడ రిఫర్ చేయాలని సూచించారు. ప్రమాద ఘటన పై స్థానిక పోలీసులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా వైద్య సేవలు అందించాలని కోరారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయంలో పోలీసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట తెదేపా నియోజక వర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర అనే బాబీ, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, తెదేపా నేతలు ముర్వా శ్రీను, జి.నారాయణ, ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు బి .రాహుల్, రంప చోడవరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ వజ్రపహార్ నాఖాబందీ కార్యక్రమం.





**తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు.**

**పలు శాఖల సమన్వయంతో రెండు బృందాలుగా విస్తృత తనిఖీలు.**

**110 షాపుల పరిశీలన,**

**అనుమానితులు మరియు గుర్తింపు లేని వాహనాలపై అరా.**

**- లైసెన్సులు, వర్కర్ల వివరాలు, నిషేధిత వస్తువులపై ప్రత్యేక దృష్టి.**

**- తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణలో భాగంగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన మరియు ప్రతిజ్ఞ.**

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 9నంది పత్రిక** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, .,వారి ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో, తిరుమల డి.ఎస్.పి ప్రత్యక్ష పర్యవేక్షణలో పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా, సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల వేలిముద్రలను పరిశీలించారు.

షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తీసుకురావరాదని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని అధికారులు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 నెంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక యువత, వర్కర్ల చేత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు పూర్తి సహకారం అందించారు.

# శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రక్షణా చర్యలు చేపడుతున్నాం...!

**అల్లర్లకు కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్**



**కడప, బ్యూరో చీఫ్ మే 9 :నంది పత్రిక** జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా.. గట్టి భద్రతా, రక్షణా చర్యలను పటిష్టం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్లో శనివారం ఉదయం చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్, జెసి డా. నిధి మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఆకొంతమంది అసాంఘిక దుష్టశక్తుల ప్రభావం వల్లనే అల్మాస్ పేటలో అల్లర్లు చోటు చేసుకున్నాయని, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప నగరాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం యాదృచ్ఛికంగా జరిగినవి అన్నారు. ప్రజలను వెంటనే ప్రభావితం చేసే.. సోషల్ మీడియా ద్వారా కొంత అవాస్తవ ప్రచారం ప్రజల్లోకి వెళుతోందని... వాస్తవాలను అందించేలా సామాజిక మాధ్యమాలు ఉండాలి తప్ప.. ప్రజలను భయగోలిపేలా, రెచ్చగొట్టేలా వుండకూడదన్నారు. సోషల్ మీడియాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు.చిన్నపాటి సున్నితమైన అంశాలు మత పరమైన మనోభావలను దెబ్బతీసేలా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం.. కడప నగర శాంతికి ఒక కళంకం లాంటిది అన్నారు. సంఘటన సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి గట్టి భద్రతా చర్యలను చేపట్టిందన్నారు. అల్లర్లను అణచి వేసే ప్రయత్నంలో రక్షణా దళ సిబ్బంది కూడా కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు.ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విగాదం కలగంచకుండా ప్రశాంత వాతావరణము జిల్లాలో కల్పించే విధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రక్షణ చర్యలను ఏర్పాటు చేశామన్నారు. అల్లర్లకు కారణమైన వాటిపై చర్యలు తీసుకుని భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు తావులేకుండా చేస్తామన్నారు.ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసి.. అల్లర్ల ప్రభావం, ఉనికి ఎక్కడా కనిపించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సమైఖ్య భావంతో నడిచేలా... చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్, ఎస్పీలు తెలిపారు. జిల్లా, నగర ప్రజలకు ఎలాంటి శాంతికి విగాధం లేకుండా జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు.



# జాంబవంతుని ఆలయ జీర్ణోదరణ కార్యక్రమం.

**చాగలమర్రి మే 9నంది పత్రిక** మండల కేంద్రమైన చాలుమర్రిలోని పాత బస్టాండులో వెలసిన అత్యంత పురాతనమైన జాంబవంతుని ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజారులు శ్రీనివాస శర్మ గణపతి పూజ, కలశ ఆరాధన, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గణపతి ప్రతిష్ట, శ్రీకృష్ణుని ప్రతిష్ట, సూర్య దేవుని ప్రతిష్ట, ప్రధాన ఆలయ శిఖర ప్రతిష్ట హోమాలు జరిపించారు. కార్యక్రమంలో పూజారులు లక్ష్మీకాంత శర్మ, పవన్ కుమార్, సోమనాథ్ శర్మ, చరణ్ కుమార్ విశేష పూజలు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై హత్యాయత్నం ఆరోపణలు

### వెంటనే చర్యలు తీసుకోవాలని అవర్ యూత్ ఆర్గనైజేషన్ డిమాండ్ మైనర్ బాలిక ఫిర్యాదు చేసినా నిశ్శబ్దంగా పోలీసులు.. "హనీ ట్రాప్" పేరుతో బాధితురాలిపైనే నిందలు మోపడం దారుణమని మండిపడ్డ నాయకులు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై మైనర్ బాలిక హత్యాయత్నానికి పాల్పడ్డాడనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఘటనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అవర్ యూత్ ఆర్గనైజేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున బాధిత మైనర్ బాలిక పెట్ బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు బాధితురాలిపైనే "హనీ ట్రాప్" పేరుతో డబ్బులు డిమాండ్ చేసిందంటూ ఆరోపణలు చేయడం ద్వారా ఆమెను మానసికంగా వేధిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో అవర్ యూత్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిరిపంగి శ్రీహరి, రాష్ట్ర కన్వీనర్ సోమవరపు రమేష్, నాయకులు ప్రసాద్, షేక్ ఖాజా, అలాగే టీపీవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్, తెలంగాణ శ్యామ్ కలిసి పెట్ బషీర్‌బాగ్ సీఐను కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితురాలికి రక్షణ కల్పిస్తూ నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."సాధారణ వ్యక్తిపై ఆరోపణలు వస్తే వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారు. కానీ రాజకీయ ప్రభావం ఉన్న కుటుంబాలకు మాత్రం చట్టం వేరేలా పనిచేస్తుందా?" అంటూ నాయకులు ప్రశ్నించారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వం మరియు పోలీసు ఉన్నతాధికారులను వారు కోరారు.




# వెంకటేశ్వర స్వామి కళ్యాణం..




**చాగలమర్రి మే 9నంది పత్రిక** మండల పరిధిలోని మూడు రాళ్లపల్లె గ్రామంలో వెలిసిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అనిల్ కుమార్ పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి, లక్ష్మీ లతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. శ్రావణ నక్షత్రం కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి పల్లకి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రిటైర్డ్ ఇంజనీర్ చిన్న ఓబుల్ రెడ్డి, పద్మావతి, ఓబుల్ రెడ్డి, విజయమ్మ విజయమ్మ దంపతులతో పాటు రామేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అరుణ, సుబ్బరాయుడు, వెంకట తులసమ్మ దంపతులు, శ్రీనివాసులు రజిత, నాగేంద్ర ప్రసాద్ నాగజ్యోతి, కార్తీక్ నాగ మంజుల రాణి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మహా పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం హెచ్ఎంటి హిందూ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ మహా పూజ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు కృపా కటాక్షాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ మహా పూజ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి నా స్వామి వారు తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదార స్వాములు దిలీప్ గౌడ్, నాగరాజు గౌడ్, పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధర స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గవర్నర్ తో ముగిసిన విజయ్ సమావేశం... ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్



తమిళనాడులో గత కొన్ని రోజులుగా నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరుతూ ఆయన చేసిన విజ్ఞప్తికి గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆమోదం తెలిపారు. శనివారం సాయంత్రం చెన్నైలోని లోక్‌భవన్‌లో విజయ్ గవర్నర్ ఆర్లేకర్‌తో సమావేశమయ్యారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతు తమకు ఉందని గవర్నర్‌కు వివరించారు. కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2), ఐయూఎంఎల్ (2) పార్టీల మద్దతుతో కలిపి తమకు మొత్తం 120 మంది ఎమ్మెల్యేల బలం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించిన మద్దతు లేఖలను గవర్నర్‌కు సమర్పించారు.విజయ్ విజ్ఞప్తిని పరిశీలించిన గవర్నర్, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతిస్తూ లేఖ జారీ చేశారు. అయితే, మే 13వ తేదీలోగా శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోవాలని విజయ్‌కు స్పష్టం చేశారు. గవర్నర్ నుంచి అనుమతి లభించడంతో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.రేపు (మే 10) ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు తమిళనాడు లోక్ భవన్ కార్యాలయం ప్రెస్ నోట్ విడుదల చేసింది. కాగా, రేపు విజయ్ తో పాటు మరో 9 మంది మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మహిళా మెడలోని బంగారు గొలుసు చోరీ ముద్దాయి అరెస్టు




**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో ఏప్రిల్ 29 వ తేదీన రామలక్ష్మమ్మ అనే వృద్ధురాలు మెడ లోని 6 లక్షల విలువ చేసే 4.2 తులాల బంగారు గొలుసును చోరీ చేసిన దొంగను వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. డి.ఎస్.పి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి భూసార పరీక్షలు చేయడానికి వచ్చినట్టు ఆమెను ఆమెను బెదిరించి మెడలోని గొలుసును చేరు చేశాడన్నాడు. రూరల్ సీఐ రమణ, దొర్నిపాడు ఎస్సై ఎస్సై శ్రీకాంత్ ఈ కేసులో కృషిచేసి పది రోజుల వ్యవధిలోని నిందితుడిని పట్టుకోవడం జరిగిందని అభినందించారు. నిందితుని రిమాండ్ కు పంపుతున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.




# ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్‌ఏలు అప్రమత్తతో పనిచేయాలి





### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి నగర్ డివిజన్ లోని ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ ఐ ఆర్ కార్యక్రమ నిర్వాహణ, పాటించవలసిన నియమ, నిబంధనలు, సర్ కార్యక్రమ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్‌ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు,

సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్‌ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన

కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్‌తో తెలంగాణ అభివృద్ధి: సీఎం రేవంత్

**హైదరాబాద్,బ్యూరో చీఫ్ మే 9:నంది పత్రిక** ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. క్యూర్ , ప్యూర్ , రారే గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్యూర్ ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రారే ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..



# 'బేటీ బచావో' కేవలం నినాదానికే పరిమితమా?



బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'బేటీ బచావో' కేవలం నినాదానికే పరిమితమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మైనర్ బాలికకు వేధింపుల ఆరోపణల నేపథ్యంలో, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని ప్రధానిని ప్రశ్నించారు. కేంద్రమంత్రి తనయుడు కాబట్టి ఆయనకు మినహాయింపు ఉంటుందా అని నిలదీశారు.కుమారుడిపై వచ్చిన ఆరోపణలకు గాను, బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి ఎప్పుడు బర్తరఫ్ చేస్తారని ప్రశ్నించారు. ఇదే అంశంపై ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. తెలంగాణలో మీ పార్టీ 'జంగిల్ రాజ్' ఎలా నడుపుతుందో చూడాలని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.ఒక మైనర్ బాలిక పూర్తి ఆధారాలతో వస్తే, పోలీసు శాఖ వేగంగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఇతర పోక్సో నేరస్తుల మాదిరిగానే బండి సంజయ్ కుమారుడిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంలో తిరిగి మైనర్ బాలికపై కేసు పెట్టడమేమిటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలబడతారా అని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ కాంగ్రెస్ ఒక ఫ్రాంచైజీలా పనిచేస్తున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. మైనర్ బాలిక విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక అపవిత్రమైన, అసహ్యకరమైన ఒప్పందానికి వచ్చాయా అని ధ్వజమెత్తారు. పదిహేడేళ్ల బాధితురాలు, ఆమె కుటుంబం ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడానికి మూడు నెలలకు పైగా ఎందుకు పోరాడాల్సి వస్తోందని ప్రశ్నించారు. మైనర్ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని అన్నారు. న్యాయం కోసం మూడు నెలలుగా తిరుగుతున్నప్పటికీ వారిని పట్టించుకోలేదని విమర్శించారు. ఆడబిడ్డల రక్షణ కోసం ప్రభుత్వంతో కూడా ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు.

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా

చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది.

అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు.

విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

# ఆత్మగౌరవానికి ప్రతీక లేబర్ అడ్డాలు

లేబర్ అడ్డాలు (కార్మిక కూడళ్లు) కేవలం పనికోసం వేచిచూసే ప్రదేశాలు కావు, అవి శ్రమజీవుల ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి ప్రతీకలు. కష్టజీవుల ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేబర్ అడ్డాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అసంఘటిత కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గంగా, వారిని గౌరవప్రదమైన జీవనం వైపు నడిపించే కేంద్రాలుగా ఈ అడ్డాలు మారబోతున్నాయి. తెల్లవారుజామునే లేచి, ఎండనక, వాననక పని కోసం రోడ్డెక్కి, ఆత్మవిశ్వాసంతో కష్టపడే శ్రామికులకు నైతిక బలం ఈ అడ్డాలు. కూటమి ప్రభుత్వం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు లేబర్ అడ్డాల వద్ద ఆధునిక వసతులు, విశ్రాంతి గదులు కల్పించాలని నిర్ణయించింది.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటల్లో చెప్పాలంటే "ఆత్మగౌరవం లేని జీవితం వ్యర్థం. ఆత్మగౌరవంతో జీవించాలంటే మనిషి కష్టాలను అధిగమించాల్సి ఉంటుంది". ఒకప్పుడు నోట్లోకి నాలుగు వేళ్ళ వెళ్ళాలంటే కూలి చేయాల్సిందే. ఉన్న ఊరిలో ఉపాధి లేక పట్టణాలకు వలసపోయి అడ్డా కూలీలుగా మారిన ఉదంతాలు కోకొల్లలు, గ్రామాల నుంచి పని కోసం నగరంలోని కూలీ అడ్డాకు తరలివచ్చేవారు. ప్రతిపక్ష నాయకుడుగా రాష్ట్రంలో పర్యటించినప్పుడు కుటుంబాన్ని పోషించడానికి ఆ కష్టజీవులు పడుతున్న తపనకు ఫుల్ స్టాఫ్ పెట్టాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు మదిలో మెదిలింది. నిరుపేద కుటుంబాలు మనుషులుగా తల ఎత్తుకుని బతికినప్పుడే కదా అభివృద్ధి అని ఆయన భావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ కూలీలకు ఏదో ఒక ప్రయోజనం చేకూర్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన ప్రారంభించింది. ఆ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం రోజూ ఉదయం రోడ్లపక్కన వేచి చూసే పని లేకుండా లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టింది.మేడే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జిల్లా పమిడిముక్కలో ఈ లేబర్ అడ్డాను లాంఛనంగా ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 15 నగరాల్లో ఈ అడ్డాలను నిర్మిస్తున్నారు. రాబోయే రోజుల్లో వీటిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మార్చనున్నారు. స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులిస్తారు. తద్వారా వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి స్కిల్డ్ లేబర్‌గా తయారు చేస్తారు. ఇప్పటికే నైపుణ్యం ఉన్న వారికి కూడా మరింత శిక్షణ ఇచ్చి హైపవర్ స్కిల్డ్ లేబర్‌గా గుర్తిస్తారు. తద్వారా కార్మికుల సంక్షేమం, జీవితాలను సమూలంగా మార్చాలన్నది చంద్రబాబు ఉద్దేశం. అంతేకాకుండా ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా వీరికి మెరుగైన వైద్యం అందిస్తారు. కార్మికుల సేవలు అవసరమైన ప్రజలు నేరుగా లేబర్ చౌక్‌కు వెళ్ళి సంప్రదించొచ్చు. అంతేకాకుండా కార్మికులకు పక్కా చిరునామా, వీరందరి కోసం తగిన సదుపాయాలతో ప్రత్యేక భవనాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అందుకు సంబంధించి స్థల సేకరణ కూడ జరుగుతున్నది. లేబర్ అడ్డాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15 లక్షలు చొప్పున ఖర్చు చేస్తారు. వీటిలో తాగునీటి సదుపాయం, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, వంద నుంచి రెండు వందల మంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు. వచ్చే ఏడాదిలో రాష్ట్రానికి మరిన్ని ప్రైవేట్ కంపెనీలు రానున్నాయి. ఆయా కంపెనీల నిర్మాణాలు సాగేటప్పుడు వారికి నైపుణ్యం ఉన్న కార్మికులు కావాల్సి




ఉంటుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులను పెంచడం ద్వారా పెట్టుబడిదారులు వేర్వేరు ప్రాంతాల నుంచి కార్మికులను తెచ్చుకోకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలనేది చంద్రబాబు నాయుడు ఆలోచన. ఆ దిశగా అడుగులు వేయడం వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని, రాష్ట్రానికి కూడా ఉపయోగపడుతుందనే ముందు చూపుతోనే ఆయన లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా కార్మికుల సంక్షేమం కోసం కబుర్లు చెబుతూ కాలక్షేపం చేయకుండా వారి కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం.

# హైదరాబాదులో 15 లక్షల టన్నుల 'చెత్త' కొండ ఎక్కడుందో తెలుసా?

**హైదరాబాద్ గచ్చిబౌలిలో 15 లక్షల టన్నుల నిర్మాణ వ్యర్థాలు**

**ఐకియా సమీపంలో ఆరంతస్తుల ఎత్తులో పేరుకుపోయిన చెత్త**

**తొలగింపునకు ఏడాదికి పైగా సమయం పట్టే అవకాశం**

**పరిష్కారానికి రూ.70 నుంచి రూ.90 కోట్ల వరకు ఖర్చు అంచనా**

**ప్రధాన అడ్డంకిగా మారిన భూ వివాదం**

హైదరాబాదులో 15 లక్షల టన్నుల చెత్త కొండ ఎక్కడుందో తెలుసా? అది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు, హైటెక్ హంగులతో నిత్యం మెరిసిపోయే గచ్చిబౌలి ఐటీ కారిడార్‌లోనే ఉంది. ఐకియా స్టోర్‌కు సమీపంలో, ఆకాశహర్మ్యాల మధ్య పేరుకుపోయిన ఈ నిర్మాణ వ్యర్థాల (జ&ణ) గుట్టలు ఇప్పుడు నగరం ముందున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా నిలిచాయి.కొన్నేళ్లుగా ఇక్కడ పేరుకుపోయిన ఈ వ్యర్థాలు దాదాపు ఆరు నుంచి ఏడు అంతస్తుల ఎత్తుకు చేరాయి. రోజూ వేలమంది ప్రయాణించే ఈ మార్గంలో ఇవి సాధారణ దృశ్యంగా మారాయి. అధికారుల అంచనా ప్రకారం, ఈ 15 లక్షల టన్నుల చెత్తను తొలగించడానికి, అనువైన పరిస్థితుల్లో కూడా ఏడాదికి పైగా సమయం పట్టవచ్చు.ఈ సమస్య పరిష్కారానికి రెండు మార్గాలను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ జి. సృజన తెలిపారు. మొదటిది, వ్యర్థాలను అక్కడికక్కడే ప్రాసెస్ చేసి, ఇసుక వంటి నిర్మాణ సామగ్రిగా మార్చడం. ఇది పర్యావరణానికి మంచిదైనా, చాలా నెమ్మదైన ప్రక్రియ. రెండోది, చెత్తను వేరే ప్రాంతానికి తరలించడం. ఇది వేగంగా పూర్తయినా, రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో భారీ వాహనాలతో తరలించడం అత్యంత క్లిష్టమైన పని. ఈ మొత్తం ప్రక్రియకు రూ.70 కోట్ల నుంచి రూ.90 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. అయితే, దీనికి ప్రధాన అడ్డంకిగా భూ వివాదం మారింది. వ్యర్థాలున్న ఈ స్థలంపై ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల మధ్య కోర్టులో కేసు నడుస్తోంది. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు శాశ్వత చర్యలు తీసుకోవడం కష్టమని, కోర్టు తీర్పు తర్వాతే స్పష్టత వస్తుందని కమిషనర్ వివరించారు.

# పాట్నా ఐఐటీ క్యాంపస్‌లో హైదరాబాద్ విద్యార్థి మృతి

**క్రికెట్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు స్తంభానికి తాకడంతో విద్యుదాఘాతం**

**మృతుడిని చందానగర్‌కు చెందిన హర్షిత్ రాజ్‌గా గుర్తింపు**

**తల్లిదండ్రులకు సమాచారం అందించిన పోలీసులు**

బీహార్ లోని పాట్నా ఐఐటీ క్యాంపస్‌లో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. క్యాంపస్‌లో క్రికెట్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు స్తంభాన్ని తాకడంతో కరెంట్ షాక్ కు గురై ప్రాణాలు విడిచాడు. మృతుడిని నగరంలోని చందానగర్‌కు చెందిన హర్షిత్ రాజ్‌గా గుర్తించారు. ఈరోజు ఉదయం ఆరు గంటలకు ఈ విషాద ఘటన చోటు చేసుకున్నట్లు ఐఐటీ పాట్నా సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ దీపక్ కుమార్ చౌరాసియా నగర పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్రికెట్ ఆడుతూ విద్యార్థి విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అతనిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. విద్యార్థి తల్లిదండ్రులకు, స్థానిక పోలీసులకు ఐఐటీ పాట్నా అధికారులు సమాచారం ఇచ్చారు.

## గోవాలో రివర్స్ క్రైమ్... విదేశీయుల నేరాలపై షాకింగ్ రిపోర్ట్!

ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన గోవాలో మరో చీకటి కోణం వెలుగులోకి వచ్చింది. ఇక్కడ విదేశీయులపై జరిగే నేరాల కన్నా, వారే స్వయంగా పాల్పడే నేరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) డేటా స్పష్టం చేస్తోంది. 2022 నుంచి 2024 మధ్య కాలంలో విదేశీయులు బాధితులుగా ఉన్న కేసులతో పోలిస్తే, వారు నిందితులుగా ఉన్న కేసులు ఏకంగా ఆరు రెట్లు అధికంగా నమోదయ్యాయి. ఈ గణాంకాలు గోవాలో పెరుగుతున్న నేరాల ధోరణిని సూచిస్తున్నాయి. ఎన్సీఆర్బీ డేటా ప్రకారం, గత మూడేళ్లలో గోవా పోలీసులు విదేశీయులకు సంబంధించి మొత్తం 251 కేసులు నమోదు చేశారు. వీటిలో ఆశ్చర్యకరంగా 206 కేసుల్లో విదేశీయులే నిందితులుగా ఉన్నారు. కేవలం 45 కేసుల్లో మాత్రమే వారు బాధితులుగా ఉన్నారు. ముఖ్యంగా 2024లో విదేశీయులు చేసిన నేరాలు 27 శాతం పెరిగాయి.

# విద్యార్థి షేక్ అహ్మద్ను అభినందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 9 నంది పత్రిక** అప్పుస్మా ఎస్ సి ఎ టి 2026 పోటీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన విద్యార్థి షేక్ అహ్మద్‌ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హృదయపూర్వకంగా అభినందించారు. 800 పాఠశాలలకు చెందిన 14,000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో ఆళ్లగడ్డ పట్టణంలోని కుద్ధ వీధికి చెందిన షేక్ అహ్మద్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అతని ప్రతిభకు గుర్తింపుగా రూ.90,000 స్కాలర్‌షిప్‌తో పాటు ఉచిత విద్య మరియు వసతి సౌకర్యం కల్పించబడటం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని షేక్ అహ్మద్ నిరూపించాడని అన్నారు. భవిష్యత్తులో అతని విద్యాభ్యాసానికి ఎలాంటి అవసరం వచ్చినా తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. షేక్ అహ్మద్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఆళ్లగడ్డకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకాంక్షించారు.

# విజయ్ క్యాబినెట్‌లో తొమ్మిది మంది..

## కాంగ్రెస్‌కు 3 మంత్రి పదవులు




**చెన్నైబ్యూరో చీఫ్ మే 9 నంది పత్రిక** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వం ఏర్పాటు విషయంలో తలెత్తిన అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. అత్యధిక స్థానాల్లో గెలిచిన విజయ్ టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. దీంతో విజయ్ ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. 10వ తేదీ ఉదయం 10 గంటలకు నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

**కాంగ్రెస్‌కు పెద్దపీట** టీవీకే మంత్రివర్గంలో కాంగ్రెస్‌కు పెద్దపీట వేయనున్నట్టు తెలుస్తోంది. ఆ పార్టీకి చెందిన ఐదుగురిలో ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు సమాచారం. మంత్రివర్గంలో సెంగోట్టియన్, ఆధవ్ అర్జున, ఆనంద్, అరుణ్ రాజ్, నిర్మల్ కుమార్, రాజ్‌మోహన్‌లకు చోటు కల్పించనున్నారు. తదుపరి మంత్రివర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు చెందిన మరికొందరిని క్యాబినెట్‌లో తీసుకుంటారని తెలుస్తోంది.

**120కి చేరిన సంఖ్యాబలం** ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో గెలిచినప్పటికీ రెండు చోట్ల విజయ్ గెలవడంతో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. దీంతో టీవీకే బలం 107కు చేరింది. టీవీకేకు కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2) మద్దతు ప్రకటించడంతో మెజారిటీకి అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల బలం ఆ పార్టీకి సమకూరింది. అయితే చివరి నిమిషంలో ఐయూఎంఎల్ సైతం టీవీకేకు బేషరుతుగా మద్దతు ప్రకటించింది. ఆ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేల బలం ఉంది. దీంతో 234 మంది సభ్యుల తమిళనాడు అసెంబ్లీలో టీవీకే బలం 120కి చేరింది. కాగా, మూడ్రోజుల్లోగా అసెంబ్లీలో టీవీకే బలనిరూపణ చేసుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది..

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

## పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహిని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

# తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

## విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం

తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com